# జీవించుటకు ఒక నూతన మార్గము



క్రీస్తును అంగీకరించుటను గురించిన అర్థమును అవగాహన చేసుకొనుట


## జాయిస్ మేయర్


*# 1* న్యూయార్క్ టైమ్స్ వారి ఉత్తమ రచయిత

# జీవించుటకు
# ఒక నూతన మార్గము

# జీవించుటకు ఒక నూతన మార్గము

క్రీస్తును అంగీకరించుటను గురించిన అర్థమును
అవగాహన చేసుకొనుట

## జాయిస్ మేయర్

JOYCE MEYER
MINISTRIES ®
Sharing Christ – Loving People

Post Bag No. 1, Jubilee Hills, Hyderabad - 500 033

If you purchase this book without a cover you should be aware that this book may have been stolen property and reported as "unsold and destroyed" to the publisher. In such case neither the author nor the publisher has received any payment for this "stripped book."

Unless otherwise indicated, all Scripture quotations are taken from THE AMPLIFIED BIBLE: Old Testament. Copyright © 1962, 1964 by Zondervan Publishing House (used by permission); THE KING JAMES VERSION; and from THE AMPLIFIED NEW TESTAMENT. Copyright© 1958 by the Lockman Foundation (used by permission).

The author would like to acknowledge that the story used in chapter 3, on pages 11-13 is on original sermon illustration by Dr. Monroe Parker and is used by permission of Gospel Projects Press,
P.O. Box 643, Milton, FL 32572: copyright 1977.
www.childrensbibleclub.com

Copyright © 2018 by Joyce Meyer Ministries - Asia

All rights reserved. No part of this publication may be reproduced, distributed, or transmitted in any form or by any means, or stored in a database or retrieval system, without the prior written permission of Joyce Meyer Ministries - Asia.

Joyce Meyer Ministries - Asia
Post Bag No. 1, Jubilee Hills,
Hyderabad - 500 033

Phone: +91-40-2300 6777
Website: www.jmmindia.org

A New Way of Living - *Telugu (R1-2018)*
*Understanding What It Means to Accept Christ*

*Printed at:*
Caxton Offset Pvt. Ltd.
Hyderabad - 500 004

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | నీవు ఎప్పుడూ తీసుకొనని ఒక ప్రాముఖ్యమైన నిర్ణయము | 1 |
| 2. | మనమందరము పాపము చేసియున్నాము | 6 |
| 3. | అప్పగించుకొనుటకు ఇదే సమయము | 12 |
| 4. | జీవించుటకు ఒక నూతన మార్గము | 18 |
| 5. | ఒక నూతన మార్గములో ఆలోచించుట | 27 |
| 6. | ఒక నూతన మార్గములో మాట్లాడుట | 35 |
| 7. | మీవైపు చూచుటలో ఒక నూతనమార్గము | 40 |
| 8. | భయమును విశ్వాసముతో మార్పిడి చేయుట | 46 |
| 9. | జీవితమును ఆనందించండి | 50 |
| | రక్షణ కొరకు ప్రార్థన | 54 |
| | సిఫారసు చేయదగిన పుస్తకములు | 56 |

అధ్యాయము 1

# నీవు ఎప్పుడూ తీసుకొనని ఒక ప్రాముఖ్యమైన నిర్ణయము

మీ జీవితములో మీరు అసంతృప్తి చెందియున్నారా? ఒకవేళ అలా జరిగినట్లయితే నీవు ఒంటరివాడవు కావు. అనేకమంది ప్రజలు అలసిపోయి, విసిగిపోయి, ఖాళీగా మరియు నెరవేర్చబడని జీవితాలతో నిండియున్నారు. వారు జీవములేని మరియు దాచియుంచుకోలేని అకారణమైన నిబంధనలతో నిండియుండుటకు వారికిష్టమైన పరిష్కారమును కనుగొనుటకు కొంతమంది వారి మతమును వెదకుతూ ఉంటారు. మీరు మతమును వెదకినట్లయితే ఖాళీగా, నిస్పృహతో, అవమాన భరితమైన మీ జీవిత పరిష్కారమునకు దేవునిని వెదకుతున్నట్లు అర్థం కాదు.

మీరు ప్రేమించబడవలెనని ఆశిస్తే, మీకు ఒక స్నేహితుని అవసరత ఉన్నట్లయితే, మీ పాపములు క్షమించబడవలెనంటే మరియు మీకు భవిష్యత్తు అవసరమైతే... యేసుక్రీస్తే మీకు జవాబు. ఆయన మీకు నూతన జీవిత మిచ్చును మరియు మిమ్మును నూతన సృష్టిగా మార్చును.

మీరు మీ జీవితముతో సంతృప్తిగా లేనట్లయితే, మీరు దేనినో మార్చవలసియున్నది. మనం ఎల్లప్పుడూ చేయుచున్న పనులను మరలా మరల చేయుచున్నట్లయితే, మనం ఎల్లప్పుడు కలిగియున్న జీవితమునే జీవిస్తాము.

మీరు ఒక నిర్ణయం తీసుకొనవలసి యున్నది, మరియు అది అతి ప్రాముఖ్యమైన నిర్ణయమును మీరు ఇంతకు ముందెన్నడును తీసుకొనలేదు.

ఈ నిర్ణయము మీ వృత్తిపరమైన ఎంపిక, ఎక్కడ విద్యనభ్యసించుట, ఎవరిని వివాహం చేసికొనుట, డబ్బును ఎలా పెట్టుబడిపెట్టుట లేక ఎక్కడ నివసించుట అనే విషయాలకు సంబంధించిన నిర్ణయాలకంటే బహు ప్రాముఖ్యమైనది. ఈ నిర్ణయం నిత్యత్వం గురించి. నిత్యత్వం అనునది ముగింపు లేని సమయం మరియు మనలో ప్రతిఒక్కరూ దానిని ఎక్కడ గడుపుతామోననే విషయమును తెలుసుకోవాల్సిన అవసరత ఉంది. మరణము తరువాత కూడా జీవితము కలదు. నీవు మరణించినపుడు, నీవు జీవించుటకు అంతం కాదు, నీవు మరొక స్థలంలో జీవించుట ప్రారంభిస్తావు. మరణాన్ని గూర్చి ఇలా చెప్పబడింది, మరణించుట అనునది తిరిగే ద్వారముగుండా వెళ్లుట అని అర్థము. నీవు కేవలం ఒక స్థలమును విడిచి మరొక స్థలమునకు వెళ్లుటయే.

ఈలోకములో దేవునితో నీవు సంబంధమును కలిగియుండి ఆయనతో నిత్యత్వములో జీవించగోరుచున్నావా? అయితే నీవు యేసుక్రీస్తును నీ స్వంత రక్షకునిగా అంగీకరించవలెను. మనమందరము పాపము చేసియున్నాము గనుక మనకు ఒక రక్షకుడు అవసరము. మన పాపములకు వెల చెల్లించుటకు దేవుడు తన ఏకైక కుమారుని మన కొరకు పంపెను. ఆయన సిలువవేయబడి తన నిరపరాధ రక్తమును మనం చేసిన తప్పులకు పరిహారంగా ఫలితంగా చెల్లించాడు. ఆయన మరణించి మరియు సమాధి చేయబడ్డాడు కానీ, మూడవ దినమున మరణము నుండి తిరిగి లేచి ఇప్పుడు పరలోకమునందు తండ్రియైన దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడై యున్నాడు. సమాధానము, ఆనందము మరియు దేవునిలో యథార్థముగా నిలువబడుటకు ఆయనయే మీకు ఏకైక నిరీక్షణయైయున్నాడు.

మన పాపములనుండి రక్షింపబడుటకు, బైబిలు మనకు బోధిస్తున్నదేదనగా మనము యేసును మన ప్రభువుగా ఒప్పుకొని గుర్తించుట మరియు తండ్రియైన దేవుడు ఆయనను మృతులలోనుండి లేపెనని హృదయమందు విశ్వసింప వలెను.

> అదేమనగా–యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన (నమ్మిన యెడల మరియు సత్యముపై ఆధారపడిన) యెడల, నీవు రక్షింపబడుదువు.
>
> —రోమా 10:9

విశ్వసించే ఈ పద్ధతి మానసిక గుర్తింపుకంటే అధికమైనది, అది నిజాయితీ మరియు హృదయభావంతో కూడినది. చాలామంది ప్రజలు దేవుడు ఉన్నాడని నమ్ముతారు కానీ వారి జీవితాలను ఆయనకు అర్పించరు. దేవుడు మన జీవితమునకు కర్తయైయున్నాడు మరియు ఆయన మిమ్ములను మీ ఇష్ట ప్రకారముగా మరియు సంతోషముగా మీ జీవితమును ఆయనకు తిరిగి ఇవ్వవలసినదిగా కోరుతున్నాడు. దేవుడు నిన్ను నీ స్వచిత్తంతో సృష్టించినప్పుడు నీలో స్వచిత్తాన్ని యుంచియున్నాడు మరియు ఆయనను ఎన్నుకొనుటకు మిమ్ములను బలవంత పెట్టడు. మీరు తీసుకొనిన నిర్ణయమును బట్టి ఈ భూమిమీద ఉన్నప్పుడు మీరు జీవించే జీవితము యొక్క నాణ్యతను నిర్ణయిస్తుంది మరియు మీరు మరణించినప్పుడు మీ నిత్యత్వమును ఎక్కడ గడుపుదువనే సత్యమును నిర్ణయిస్తుంది.

మీ జీవితమును నడిపించుటలో నీవు మంచికార్యము చేశావా? ఒకవేళ అలా చేయనట్లయితే నీగురించి నీకు తెలియకముందే మిమ్మును సృష్టించిన మరియు మీగురించి ఎక్కువగా ఎరిగియుండిన వానివైపు తిరుగుము. నేను

ఒక కారును కొని దానితో సమస్యను కలిగియుండినట్లయితే దానిని తయారు చేసిన వ్యక్తి యొద్దకు తీసుకొని వెళ్లి దానిని బాగు చేయించుదును. ఇదే సూత్రము దేవునితో కూడా వర్తిస్తుంది. ఆయన నిన్ను సృష్టించాడు మరియు నిన్ను ఎంతగానో ప్రేమించాడు. మీ జీవితములో మీరు సంతృప్తిగా లేనట్లయితే దానిని ఆయన వద్దకు తీసుకొని వెళ్లి దానిని సరిచేయించుము.

నేను ముందుగా చెప్పినట్లుగా నీవు నిర్ణయము తీసుకొనని యెడల ఏ మార్పు జరుగదు. నీవు క్రైస్తవునిగా ఉండాలనుకుంటున్నావా? కేవలం నీ పాపమును మాత్రమే దేవునికి సమర్పించుకొనుట కాదుగానీ నీ జీవితమును కూడా అర్పించుటకు సిద్ధముగా ఉన్నావా? నీవు నీ పాపపు మార్గముల నుండి వెనుదిరిగి దేవునితో మరియు దేవుని కొరకు జీవించుటకు నూతన జీవితమును ఎలా సాగించాలో నేర్చుకొనుటకు సిద్ధముగా ఉన్నావా? ఒకవేళ సిద్ధముగా ఉన్నట్లయితే, మీరెన్నడూ ఊహించని ఉత్తమమైన జీవితం మీకొరకు వేచియుంది గనుక చదువుతూ ఉండండి. అది అందరికీ అందుబాటులో ఉన్నది. ఎవరూ విడిచిపెట్టబడలేదు. మీ భవిష్యత్తును గురించి దేవుడు చెప్పుచున్నది ఇదియే:

> నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని; హానికరమైనవి కావు; ఇదే యెహోవా వాక్కు.
>
> —యిర్మీయా 29:11

మీరు చేయవలసిన ఎంపికను మీ కొరకు ఎవరూ చేయరు. అది మీకు మాత్రమే చెందినది మరియు మీరు మాత్రమే చేయవలెను. మీరు ఎటువంటి నాణ్యత కలిగిన జీవితమును కలిగియుండాలని ఆశిస్తున్నారు? ఈరోజు మీ సమాజములో చూస్తున్న ఉదాహరణను మీరు నిజంగా అనుసరించాలను

కుంటున్నారా? దేవుని వాక్యము మనకు తెలియజేస్తున్నదేమనగా మనమిలోకములోనికి ఏమియు తేలేదు, దీనిలో నుండి ఏమియు తీసుకొని పోలేము (1 తిమోతి 6:7). దేవుడు ఆల్ఫా మరియు ఓమేగా, ఆదియు అంతమునై యున్నాడు. ఆదియందు దేవుడుండెను, అంతమునందు కూడా ఆయన ఉండును. ప్రతి వ్యక్తి దేవుని యెదుట నిలువబడి యుండును మరియు వారి జీవితమునకు సంబంధించిన లెక్క అప్పజెప్పవలసి యుండును (రోమా 14:12). ఇప్పుడు దానికొరకు సిద్ధపడవలసిన సమయం వచ్చియున్నది. “మీరు సిద్ధంగా ఉన్నా లేకపోయినా, యేసు తిరిగి వస్తున్నాడు” అని నేనెప్పుడూ చెప్తాను. ఇప్పుడే సిద్ధపడండి, ఇప్పుడే సరియైన నిర్ణయం తీసుకోండి, ఎందుకంటే తరువాత చాలా ఆలస్యం కావచ్చు.

## అధ్యాయము 2

# మనమందరము పాపము చేసియున్నాము

మనం ఎరిగియున్న దేవుని చిత్తమునకు ఇష్టపూర్వకముగా అవిధేయత చూపుటయే పాపము. ఎన్నడూ పాపము చేయని వ్యక్తి ఈ భూమి మీద ఎవరూ లేరు (రోమా 3:23), ప్రసంగి 7:20). అది చాలా విచారకరమైన సంగతి, కానీ ఇక్కడ ఒక సంతోషకరమైన సంగతి కూడా ఉన్నది. మనమందరము క్షమింపబడి దేవుని దృష్టిలో యథార్ధవంతులముగా మార్చబడగలము.

> ఏ భేదమును లేదు, అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.కాబట్టి నమ్మువారు (అందరు) ఆయన కృపచేతనే (ఆయన మితిలేని అనుగ్రహము మరియు కనికరము), క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు. —రోమా 3:23-24

యేసు మన పాపముల నిమిత్తము ఇప్పటికే వెల చెల్లించియున్నాడు; మీరు చేయవలసినదేమనగా నమ్ముట మరియు దానిని పొందుకొనుట. మీరు మీ పాపములను ఒప్పుకొని వాటి విషయంలో విచారము కలిగి వాటినుండి పూర్తిగా వెనుతిరిగినట్లయితే దేవుడు మిమ్ములను క్షమించి మరియు మిమ్ములను నూతన వ్యక్తిగా చేయును.

> మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.
> —1 యోహాను 1:9

ఏదైనా చేయుటకు మీరు దేవుని కొరకు వేచియుండవలసిన అవసరం లేదు. ఆయన చేయవలసిన దానిని ముందుగానే చేసియున్నాడు. మన స్థానంలో మరణించుటకు తన ఏకైక కుమారుని ఇచ్చియున్నాడు ఎందుకనగా మనం చేసిన పాపముల నిమిత్తము పరిశుద్ధమైన పాపరహితమైన బలియాగం గావించబడవలసి యున్నది. న్యాయము సంతృప్తిపరచబడింది, మరియు యేసుక్రీస్తునందు విశ్వాసముంచుట ద్వారా మరియు ఆయనద్వారా దేవునితో సన్నిహిత సంబంధములో ప్రవేశించుట ద్వారా మనము స్వేచ్ఛగా వెళ్లగలము. మనము దేవుని యొద్దకు మన స్వంతగా వెళ్లలేము-మనకు న్యాయవాది అవసరము. మనకు ఒక మధ్యవర్తి అవసరము మరియు ఆయనే యేసు. మనకు దేవునికి మధ్య మన పాపముల ద్వారా ఏర్పడిన ఖాళీలో యేసు నిలువబడి యుండెను మరియు ఆయన మనలను దేవునియొద్దకు నడిపించును.

ఒక కుమారుడు తనలో తండ్రిని ఏవిధంగా కలిగియుండునో (అతని రక్తములో, డి ఎన్ ఏ క్రోమోజోమ్‌లు, మొ.) ఆ విధంగానే దేవుడు కూడా క్రీస్తులో లోకమును తనతో సమాధానపరచు పరిచర్యలో ఉండెను. వారికి ఏమార్గమును ఏర్పరచకుండా బానిసత్వంలో అమ్మబడుట చూడడం ఆయన చిత్తముకాదు. యేసే మార్గమైయున్నాడు!

## పాపము శాపమును తెస్తుంది

దేవుని వాక్యము మనకు తెలియజేస్తున్నదేదనగా మన పాపము మనల్ని

వెలికితెస్తుంది (సంఖ్యా కాం. 32:23). పాపము శాపమును తెస్తుంది మరియు విధేయత ఆశీర్వాదమును తెస్తుంది (ద్వితీ.కాం. 28). కొన్ని సమయాల్లో ఒక వ్యక్తి పాపము ద్వారా గుర్తింపబడతాడు. వారి జీవితము ఇతరుల జీవితమువలె బాగుగానే కనిపించవచ్చు గానీ, అంతములో ఎల్లప్పుడు వారు తీసుకున్న ఎంపికలకు రుజువులు కనిపిస్తాయి.

మనము దేవునికి విధేయత చూపుటకంటే పాపపు జీవితమును జీవించాలని ఎంపిక చేసుకున్నట్లయితే మన ఆత్మలలో దుఃఖమును అనుభవిస్తాము. మానవుడు కేవలం మాంసము మరియు ఎముకలతో చేయబడిన దేహముకంటే కూడా ఎక్కువయై యున్నాడు. ఆయన ఆత్మయైయున్నాడు మరియు మనస్సు, చిత్తము మరియు ఉద్రేకముల కలయికతో చేయబడిన వ్యక్తియైయున్నాడు. పాపులు వారి మనస్సులలో బాధకు లోనవుతారు. వారు మానసికమైన చింతతో నిండియుంటారు మరియు వారేమి చేస్తారో లేక వారేమి కలిగియుంటారో అనే విషయం ఏదైనప్పటికీ వారిని సంపూర్ణంగా తృప్తిపరచేది ఏదియు లేదు. వారు ఉద్రేకకరమైన బాధ అనుభవిస్తారు. వారు తమ స్వంత జీవితములను నడిపించుటకు ఎంపిక చేసికొనియున్నారు గనుక పరిస్థితులు వారికనుకూలముగా లేనందున వారు నిరుత్సాహమునకు మరియు ఆగ్రహమునుకు లోనవుతున్నారు (ఉద్రేకముతో నిరాశచెందుచున్నారు). వారికి విశ్వాసమార్గమును గురించి ఏమియు తెలియదు. దేవునియందు నమ్మికయుంచుటయనే – వారికంటే గొప్పదైన శక్తి – వారికి అగోచరముగా నుండెను. వారి ప్రాణములు ఎప్పుడూ విశ్రాంతిలో ప్రవేశించలేదు ఎందుకనగా ఆయనను విశ్వసించుట ద్వారా మాత్రమే ఒక వ్యక్తి దేవుని విశ్రాంతిలోనికి ప్రవేశించును (హెబ్రీయులకు 4:3).

అవును, పాపపు జీవితము శాపములతో నిండియున్నది. దానిలోనుండి ఏ మంచియు రాదు. దేవుడు లేకుండా జీవించే వ్యక్తియొక్క జీవితఫలితమిదేయని దేవుడు చెప్పుచున్నాడు:

> జనులు యెహోవా దృష్టికి పాపము చేసిరి గనుక నేను వారి మీదికి ఉపద్రవము రప్పింప బోవుచున్నాను; వారు గ్రుడ్డివారివలె నడిచెదరు, వారి రక్తము దుమ్మువలె కారును, వారి మాంసము పెంటవలె పారవేయబడును.
>
> యెహోవా ఉగ్రత దినమున తమ వెండి బంగారములు వారిని తప్పింపలేక పోవును, రోషాగ్నిచేత భూమియంతయు దహింపబడును, హఠాత్తుగా ఆయన భూనివాసులందరిని సర్వనాశనము చేయబోవు చున్నాడు.
>
> —జెఫన్యా 1:17-18

ఈ లేఖనములు భయము పుట్టించేవిగా ఉన్నాయి గానీ, యేసుక్రీస్తులో నిజాయితీ గల విశ్వాసి హృదయములో ఈ భయము ఉండవలసిన అవసరత లేదు. యేసునందు విశ్వాసము గలవారు ఎప్పుడూ తీర్పు మరియు శిక్షలోనికి తేబడరు (యోహాను 3:18).

## నేరాభావము మరియు శిక్ష

నేరాభావము అనునది పాపియొక్క స్థిరమైన సహచరుడు. అతడు విభిన్నమైన విషయములను ఎరుగునట్లు చేయును గానీ, అతని అంతరంగములో అతని జీవితము సరియైనది కాదని అతనికి తెలియును. పాపులు నేరాభావమునుండి తప్పించుకొని వెళ్లలేరని యేసు చెప్పెను (యోహాను 9:41).

బైబిలు పాతనిబంధన మరియు క్రొత్తనిబంధనగా విభజింపబడింది. పాత నిబంధన అనగా అది కేవలం “పాతది”. ఇది పాతనిబంధనకు గుర్తుగా ఉన్నది, అదేదనగా క్రీస్తు నూతన నిబంధనను స్థాపించు సమయం వచ్చువరకు దేవుడు దీనిని ప్రజల పాపములను కప్పుటకు ఉపయోగించాడు. పాపముల

కొరకు బల్యర్పణలను అర్పించే పద్ధతులను అనుసరించుట ద్వారా ప్రజల పాపములను కప్పవచ్చును గానీ, వాటిని ఎవరూ తొలగించలేరు. ఏది ఏమైనప్పటికీ, నూతన నిబంధన గ్రంథములో, నూతన నిబంధన క్రింద మన పాపములను కప్పకుండా వాటిని పూర్తిగా తొలగించునట్లు మనకు పరిపూర్ణమైన మరియు అంతిమ బలియాగము చేయబడింది. అది కేవలం పాపములను కడిగివేయుట మాత్రమే కాదు గానీ, దానిలోని నేరాభావము కూడా తీసివేయబడుతుంది.

ఈ క్రింది లేఖన భాగములను నెమ్మదిగా చదువుతూ అవి చెప్పుచున్న వాటియొక్క శక్తిని ఆస్వాదించండి. అవన్నియు హెబ్రీయులకు 10వ అధ్యాయమునుండి సంగ్రహించబడినవి.

> యేసుక్రీస్తుయొక్క శరీరము ఒక్కసారియే (అభిషిక్తుడు) అర్పింపబడుట చేత ఆ (దేవుని) చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడి (శుద్ధిచేయబడి మరియు కడుగబడి) యున్నాము.
>
> —హెబ్రీయులకు 10:10

> ఈయనయైతే (క్రీస్తు) పాపములనిమిత్తమై సదాకాలము నిలుచు ఒక్క బలిని అర్పించి, అప్పటినుండి తన శత్రువులు తన పాదములకు పాదపీఠముగా చేయబడు వరకు కనిపెట్టుచు దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడాయెను. —హెబ్రీయులకు 10:12

> ఏలాగనగా - ఆ దినములైన తరువాత నేను వారితో చేయబోవు నిబంధన ఇదే - నా ధర్మవిధులను వారి హృదయమునందుంచి వారి మనస్సుమీద వాటిని వ్రాయుదును అని చెప్పిన తరువాత, వారి పాపములను వారి అక్రమములను ఇకను ఎన్నటికిని జ్ఞాపకము

చేసికొనను అని ప్రభువు చెప్పుచున్నాడు.
—హెబ్రీయులకు 10:16-17

మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానముచేసిన శరీరములు గలవారమునైయుండి, విశ్వాసవిషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము. —హెబ్రీయులకు 10:22

ఈ లేఖనములు మనకు చాలా ప్రాముఖ్యమైనవి మరియు సుందరమైన విషయములను తెలియజేస్తున్నాయి. మొదటి విషయమేదనగా యేసు మనకొరకు ఒక్కసారే బలియాగముగా అర్పించబడ్డాడు మరియు ఆయన చేసిన త్యాగమునకు కలపవలసిన త్యాగము మరేదియు లేదు. పాతనిబంధన ప్రకారము బలియాగమును మరలా మరలా అర్పించుచున్నప్పటికీ వారిలో పాపము పరిహరించబడదు. అందరికీ అన్నిసమయాల్లో ప్రయోజనకరముగా ఉండునట్లు యేసు ఒక్కసారే బలియర్పణ చేయబడ్డాడు మరియు దీనిద్వారా పాపము మరియు నేరము తొలగించబడెను.

నేరము న్యాయపరముగా తొలగించబడెను గానీ నేరాభావము నుండి ఏవిధంగా స్వేచ్ఛను పొందాలనే విషయమును ఒకరు నేర్చుకొనవలసియున్నది. వాస్తవముగా, క్రీస్తుకొరకు జీవించే నూతన జీవితమునకు కావలసినదేదనగా ఈ భావములకు వ్యతిరేకముగా ఆ వ్యక్తి జీవించవలసి యున్నది. వారి భావాలు వారిని పరిపాలించ కుండునట్లు చూచుకొనవలెను. వారి భావములు ఏవిధంగా ఉన్నప్పటికీ వారు దేవుని వాక్యమును నేర్చుకొనవలెను మరియు దానికి విధేయత చూపవలెను. విధేయత కలిగిన జీవితశైలి వారి జీవితాలలో ఊహించని విధముగా ఆశీర్వాదములను కుమ్మరించును.

## అధ్యాయము 3

# అప్పగించుకొనుటకు ఇదే సమయము

నీవు ఇప్పటికే క్రీస్తును అంగీకరించినట్లయితే మరియు క్రీస్తుతో మీ జీవితమును ప్రారంభించుటకు ఈ పుస్తకము మీకు సహాయకరంగా ఉండాలని ఆశించినట్లయితే, లేదా ఈ పుస్తకము మీకు ఇవ్వబడినది గనుక ఇప్పుడే ఆ నిర్ణయము తీసుకొనుటకు సిద్ధముగా ఉంటారని ఆశిస్తున్నాము.

యోహాను 3:16 ఇలా చెప్తుంది "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను".

ఈ వచనము యొక్క శక్తిని అర్థము చేసికొనుటకు సహాయపడే ఒక చిన్న కథను మీకు వివరిస్తాను.

చికాగో పట్టణములో ఒక చల్లని చీకటిరాత్రిలో, మంచు కురుస్తూ ఉంది. ఒక చిన్న బాలుడు ఒక మూలన కూర్చుని దినపత్రికలు అమ్ముతూ ఉన్నాడు. ఆ చల్లని రాత్రిలో ప్రజలు బయటకు రాలేకపోతున్నారు, మరియు చలిలో ఉన్న బాలుడు ఎక్కువ పత్రికలను అమ్మలేకపోతున్నాడు. ఆ బాలుడు ఒక పోలీసు వద్దకు వెళ్లి "ఏమండీ, ఈ పేద చిన్న బాలుడు ఈ రాత్రిసమయంలో నిద్రించునట్లు వెచ్చని ప్రదేశమును చూపించగలరా? నేను ఈమూలలో ఉన్న బాక్సు మీద పండుకొనుటకు ప్రయత్నించినను నేను చలికి తట్టుకోలేక

పోతున్నాను. నేను ఈరాత్రి తలదాచుకొనుటకు వెచ్చని ప్రదేశమును నాకు చూపిస్తే బాగుంటుంది" అని అడిగాడు.

ఆ పోలీసు ఈ చిన్న బాలుని వైపు చూసి ఇలా అన్నాడు "మంచిది, నీవేమి చేయాలో నేను నీకు చెప్తాను, నీవు ఈ వీధి చివరన ఉన్న పెద్ద తెల్లని భవనమువద్దకు వెళ్లి తలుపు తట్టు. వారు వచ్చి తలుపు తెరచినప్పుడు, యోహాను 3:16 అని చెప్పుము. అప్పుడు వారు నిన్ను లోపలికి అనుమతిస్తారు".

కాబట్టి ఆ బాలుడు అదేవిధంగా చేశాడు. అతడు మెట్లపైకి వెళ్లి తలుపువద్ద నిలబడి తట్టగా ఒక స్త్రీ వచ్చింది. అతడు ఆమెవైపు చూస్తూ "యోహాను 3:16" అని పలికాడు.

ఆ స్త్రీ అతనితో "లోపలికి రా" అని చెప్పింది.

ఆమె ఆ బాలుని లోపలికి తీసుకొనివెళ్లి పెద్ద చలిమంట ఉన్న ప్రదేశములో కూర్చుండబెట్టి అక్కడనుండి వెళ్లిపోయింది. అతడు అక్కడ కాసేపు కూర్చుని తనలోతాను *యోహాను 3:16 గురించి ఆలోచిస్తూ – దీని అర్థం నాకు తెలియదు కానీ చలితో వణకుతున్న బాలుని వెచ్చగా మార్చింది అని అనుకున్నాడు.*

తరువాత ఆమె తిరిగివచ్చి అతనితో "ఆకలిగా ఉందా?" అని అడిగింది.

అతడు ఆమెతో, "అవును కొంచెం ఆకలిగా ఉంది. నేను కొన్నిరోజుల నుండి ఏమియు తినలేదు గనుక నాకు కొంచెం ఆహారం కావాలి" అన్నాడు. ఆ స్త్రీ అతనిని వంటగదిలోనికి తీసుకొనివెళ్లి టేబుల్ వద్ద కూర్చుండబెట్టింది. టేబుల్ నిండుగా మంచి ఆహార పదార్థములు ఉన్నాయి. అతడు మరింక ఏమాత్రం తినలేనంతవరకు తిన్నాడు. అప్పుడు అతడు తనలో తాను ఇలా అనుకున్నాడు – *యోహాను 3:16 – దీనిగురించి నాకేమి తెలియదు, కానీ ఆకలితో ఉన్న బాలుని యొక్క ఆకలిని తీర్చింది.*

ఆమె ఆ బాలుని, పై అంతస్థులో ఉన్న స్నానాల గదికి తీసుకొని వెళ్లింది, అక్కడ వెచ్చని నీళ్లతోనిండియున్న బాత్‌డబ్ ఉన్నది. అతడు అందులో కూర్చుని కొంతసమయం నీళ్లలో ఉన్నాడు. అతడు నీళ్లలో ఉన్నప్పుడు తనలో తాను ఇలా అనుకున్నాడు, *యోహాను 3:16 - దీనిని గురించి నాకేమి తెలియదు కానీ, ఇది మురికిగా ఉన్న బాలుని శుద్ధునిగా చేసింది.* ఆ స్త్రీ ఆ తరువాత అక్కడకు వచ్చి అతనిని ఒక గదిలోనికి తీసుకొని వెళ్లి పాత ఈకల పరుపు మీదికి చేర్చి, అతనిని నిండుగా కప్పి ముద్దు పెట్టుకొని శుభరాత్రి అని చెప్పింది. ఆమె లైట్లు ఆర్పివేసింది. అతడు చీకటిలో పండుకొనియున్నప్పుడు కిటికీలోనుండి బయటికి చూస్తుండగా చల్లని రాత్రిలో మంచుపడుట గమనించాడు. అతడు తనలోతాను ఇలా అనుకున్నాడు, *యోహాను 3:16-దీనిని గురించి నాకేమి తెలియదు గానీ, అది ఒక అలసిపోయిన బాలునికి విశ్రాంతి నిచ్చింది.*

తరువాత రోజు ఉదయం ఆ స్త్రీ అతనిని ఆహారముతో నిండియున్న ఆ పెద్ద టేబుల్ వద్దకు మరలా తీసుకొని వచ్చింది. అతడు భుజించిన తరువాత, ఆమె మరలా అతనిని చలిమంట వద్దకు తీసుకొని వెళ్లి కూర్చుండ బెట్టింది. ఆమె బైబిలు తీసుకొని వచ్చి అక్కడ కూర్చుని ఆ బాలునితో, "నీవు యోహాను 3:16ను అర్థం చేసుకున్నావా?" అని అడిగింది. ఆ బాలుడు ఆమెతో "లేదు అమ్మగారు, నాకు తెలియదు. నా జీవితములో మొదటిసారిగా పోలీసు రాత్రి నాతో ఈ మాట ఉపయోగించమని చెప్పినప్పుడు మాత్రమే దీనిని వినియున్నాను" అని చెప్పాడు. ఆమె బైబిల్‌లో యోహాను 3:16 తెరచి యేసును గురించి అతనితో వివరించసాగింది. ఆ చలిమంట ఎదురుగానే ఆ బాలుడు తన హృదయమును మరియు అతని జీవితమును యేసుకు అర్పించాడు. అతడు అక్కడ కూర్చుని ఇలా ఆలోచించసాగాడు, యోహాను 3:16-*దీనిని గురించి నాకు అర్థం తెలియదు గానీ, ఇది తప్పిపోయిన బాలునికి భద్రతను కల్పించింది* - (తెలియని రచయిత).

## *అప్పగించుకొనుటకు ఇదే సమయము*

ఇప్పుడు, నీ పాపములను అంగీకృతమైన ప్రాయశ్చిత్తముగా దేవుని కుమారుడైన యేసుక్రీస్తును అంగీకరించుట ద్వారా మీ జీవితమును దేవునికి అప్పగించుటకు నీవు సిద్ధముగా ఉన్నట్లయితే, నాతో కలిసి ఈ ప్రార్థన చేయుము. ఈ మాటలను నాతోపాటుగా పెద్దగా పలుకుతూ అవి నీ జీవితమునకు వ్యక్తిగతముగా అర్థమునిచ్చునట్లు వాటిని ఆలకించుము.

*తండ్రియైన దేవా, నేను నిన్ను ప్రేమించుచున్నాను. నేను ఈ రోజు విశ్వాసముతో నా పాపములను క్షమించమని అడుగుటకు నేను నీయొద్దకు వచ్చియున్నాను. యేసూ, నేను నిన్ను నమ్ముతున్నాను, నీవు నాకొరకు సిలువపై మరణించావని నమ్ముతున్నాను, నీ పరిశుద్ధమైన రక్తమును నాకొరకు కార్చావు, నీవు నా స్థానమును తీసుకొని నేను పొందవలసిన శిక్షను అనుభవించావు. నీవు మరణించి, సమాధి చేయబడి మూడవ దినమున మరణము నుండి తిరిగిలేచావని నేను నమ్ముతున్నాను. మరణము నిన్ను బంధించలేదు. నీవు సాతానుపై విజయం పొంది పాతాళము మరియు మరణము యొక్క తాళపుచెవులను స్వాధీనం చేసికొనియున్నావు. నీవు నన్ను ప్రేమించుచున్నావు గనుక నీవు దీనంతటిని నాకొరకు చేసియున్నావని నేను నమ్ముతున్నాను. నాకిస్తానని వాగ్దానం చేసిన నూతన జీవితమును ఎలా జీవించాలో నేర్చుకొనుటకు నేను ఇష్టపడుతున్నాను. నేను ఇప్పుడు నిన్ను అంగీకరించియున్నాను యేసూ మరియు నా జీవితమును నీకర్పించుచున్నాను. నేను ఉన్నట్లుగానే నన్ను అంగీకరించుము మరియు నీకు ఇష్టమైన వ్యక్తిగా నన్ను మార్చుము.*

*నన్ను రక్షించినందుకు నీకు వందనములు యేసూ! నన్ను పరిశుద్ధాత్మతో నింపుము మరియు నేను తెలుసుకొనవలసిన సమస్తమును నాకు నేర్పుము. నేను ఇప్పుడు రక్షించబడ్డానని, తిరిగి జన్మించానని మరియు నేను మరణించినప్పుడు పరలోకమునకు వెళ్తానని నేను నమ్ముతున్నాను. తండ్రియైన*

*దేవా, నేను నా ప్రయాణములో ఆనందిస్తాను మరియు నీ మహిమ నిమిత్తము జీవిస్తాను!*

నీవు ఈ ప్రార్థనను నిజాయితీగా చేసినట్లయితే, మీ జీవితంలోని ప్రాముఖ్యమైన నిర్ణయమును నీవు తీసుకొనియున్నావు. నీవు ఎలా భావించినప్పటికీ దేవుడు నీ ప్రార్థనను ఆలకించి దానికి జవాబు అనుగ్రహించియున్నాడు. నీకు సమాధానము లేక ఆనందము, ఉత్తేజము లేక స్వాతంత్ర్యము, మరియు మీరు వీటిలో ఏ ఒక్కటి మీరు అనుభవించకపోవచ్చు. మీ భావములు మిమ్ములను ఎంతమాత్రము ఏలనియ్యకుడి. దేవుని వాక్యమందు విశ్వాసముంచుము, ఎందుకనగా ఆయన నమ్మదగినవాడు మరియు తన వాగ్ధానముల విషయములో సత్యమును అనుసరించువాడు. ఆయన ఇలా చెప్పాడు:

> తండ్రి నాకు అనుగ్రహించు (నాకప్పగించిన) వారందరును నా యొద్దకు వత్తురు; నాయొద్దకు వచ్చువానిని నేనెంతమాత్రమును బయటికి త్రోసివేయను (నా యొద్దకు వచ్చు ప్రజలను నేను ఎన్నటెన్నటికిని తృణీకరించను). —యోహాను 6:37

దేవుడు భూదిగంతముల వరకు ఎల్లప్పుడు మీతో ఉంటానని వాగ్ధానం చేసియున్నాడు. ఆయనను మీరు ఎల్లప్పుడు అనుభవించకపోవచ్చు కానీ, అన్నిచోట్ల అన్ని సమయాల్లో ఆయన ఉన్నాడు. ఆయన కనుదృష్టి మీపై ఎల్లప్పుడు ఉన్నది మరియు శ్రద్ధతో ఆయన మిమ్ములను చూస్తున్నాడు. నీవు చింతించుచున్న ప్రతి విషయమునందు ఆయన కూడా చింతించుచున్నాడు మరియు వాటిని సరిచేస్తానని వాగ్ధానం చేసియున్నాడు. ఆయన మీలో ఒక మంచికార్యము ప్రారంభించియున్నాడు కాబట్టి ఆయన దానిని ముగించి సంపూర్తి చేయును (ఆదికాండము. 28:15, కీర్తనలు 138:8, ఫిలిప్పీయులకు 1:6).

శుభాకాంక్షలు, నీవు ఇప్పుడు ఒక ప్రాణ స్నేహితుని కలిగియున్నావు–ఆయనే యేసు–నీవుకలిగియున్న ఉత్తమ స్నేహితుడు. ఆయన నిన్ను అర్థము చేసికొనును గనుక నీవు ఆయనతో దేనిని గురించైనా మాట్లాడవచ్చు (హెబ్రీయులకు 4:15). ఆయన నిన్ను ఎప్పుడూ తృణీకరించడు లేక శిక్షించడు. దేవునికి ఏదియు పెద్దదిగా ఉండదు అలాగే ఏదియు చిన్నగా ఉండదు. నీమార్గములన్నిటిని ఆయనకు అప్పగించుకొనుము మరియు నీ జీవితమంతటిలో ఆయనను ఆహ్వానించుము.

నీవు నూతన సృష్టిగా మార్చబడియున్నావు. పాతవి గతించెను, ఇదిగో సమస్తమును క్రొత్తవాయెను (2 కొరింథీయులకు 5:17). నీవు నూతన ప్రారంభమును కలిగియున్నావు.

నీవు తప్పులు చేయవచ్చు–మనమందరము చేస్తాము. నీ జీవితకాలమందు నిలిచియుండులాగున నీవు నేర్చుకొనవలెను మరియు నూతన యాత్రను ప్రారంభించవలెను. నీవు తప్పులు చేసినప్పుడు, నీవు అడిగిన యెడల దేవుని క్షమాపణ మరియు కడుగుదల మీకొరకు అందుబాటులో ఉంటుందని మీరు ఎల్లప్పుడు జ్ఞాపకముంచు కొనవలెను. ఎటువంటి పాపములకైనను పాపక్షమాపణ కొరకు త్వరగా వేడుకొనుము మరియు దేవుని యొద్దనుండి దేనిని దాచుటకు ప్రయత్నించవద్దు, ఎందుకనగా ఆయనకు ప్రతి ఒక్కటీ తెలియును.

దేవుడు నిన్ను ఎక్కువగా ప్రేమించుచున్నాడు. ఆయన నిన్ను ఎల్లప్పుడు ప్రేమించుచున్నాడు. నీవు బాగుగా ప్రవర్తించిన రోజులు ఎక్కువగా ప్రేమించడు లేక చెడ్డగా ప్రవర్తించిన రోజులు తక్కువగా ప్రేమించడు. ఆయన నిన్ను కేవలం ప్రేమించును!

ఇప్పుడు క్రొత్తగా జీవించే మార్గమును గురించి బోధించే సమయం వచ్చింది.

అధ్యాయము 4

# జీవించుటకు ఒక నూతన మార్గము

నీవు నూతన జీవితములో ప్రవేశించినప్పుడు అనగా దేవునితో మరియు దేవుని కొరకు జీవించుచుండగా ఈలోకపు మార్గముల నుండి ఆయన యొక్క అనేక సూత్రములు తలక్రిందులైనట్లుగా నీవు గమనిస్తావు. వాస్తవంగా, లోకమే తలక్రిందులుగావుంది మరియు దేవుని రాజ్యము చక్కగా నిలబడి వుంది. దేవుని మార్గములో కార్యములను చేయుటకు మనకు అలవాటు లేదు మరియు మొదట్లో వాటిని అర్థం చేసుకొనుట చాలా కష్టముగాను మరియు సమస్యాత్మకంగాను ఉండవచ్చును.

## బాప్తిస్మం

యేసుక్రీస్తులో నూతన విశ్వాసిగా మారిన వెంటనే నీవు చేయవలసిన మొదటి కార్యము నీటి బాప్తిస్మము పొందుట. క్రీస్తును అనుసరించుటకు నీవు అంతరంగములో తీసుకున్న నిర్ణయమునకు నీటి బాప్తిస్మము అనునది బహిరంగ గుర్తు. ఒక వ్యక్తి నీటి బాప్తిస్మము తీసుకొనుటకు నీటిలోనికి వెళ్లుట పాత జీవితమును సమాధి చేయుటకు గుర్తుగా ఉన్నది. వారు నీటినుండి బయటికి వచ్చుట నూతన జీవితముయొక్క పునరుత్థానమునకు గుర్తుగా ఉన్నది. మనము దేవునికి విధేయత చూపుటలో ఇది ఒక కార్యముగా ఉన్నది.

బాప్తిస్మము, ఇప్పుడు మిమ్మును (అంతరంగ ప్రశ్నలు మరియు భయముల నుండి) రక్షించుచున్నది, అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదు గానీ, యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము (విమోచించుట ద్వారా) నిర్మలమైన మనస్సాక్షినిచ్చు (మీకు అందించుట) ప్రత్యుత్తరమే. —1 పేతురు 3:21

పేతురు–మీరు మారుమనస్సు (తృణీకరించకుండా మీ అంతరంగములలో దేవుని చిత్తమును అంగీకరించుచు మీ ఉద్దేశ్యము మరియు ప్రణాళికలలో మార్పు నొందుడి) పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురని చెప్పెను. —అపో.కా. 2:38

## సంఘమునకు వెళ్లుట

నేను మిమ్ములను బలముగా సిఫారసు చేసే మరొక విషయమేదనగా స్థానిక సంఘ కుటుంబములో పాల్గొనుట, నా గారేజిలో కూర్చుండుట నన్ను ఒక కారుగా తయారు చేయదు, అలాగే సంఘమునకు వెళ్లి అందులో పాల్గొనుట ద్వారా ఎవడూ క్రైస్తవుడు కానేరడు. కేవలం సంఘమునకు వెళ్లుటద్వారా మనము క్రైస్తవులముగా మారము కానీ, మనము క్రైస్తవులమైన యెడల మనకు దేవునిని ఆరాధించవలెను మరియు ఇతర విశ్వాసులతో సహవాసమును కలిగియుండవలెను. సంఘము కూడా మనం దేవుని వాక్యమును నేర్చుకునే స్థలముగా ఉంటుంది.

సంఘములన్నియు మంచి సంఘములు కావు. కొన్ని మతపరమైనవిగా ఉండి బయటికి బాగుగానే కనపడతాయి గానీ ఇతరులకు సహాయపడే విధంగా వాటి ద్వారా ఎవరికీ ఎటువంటి ఆత్మీయ ఆహారం అందదు. మీరు హాజరయ్యే

సంఘం మీకు దేవుని వాక్యమును అందించలేక మరియు దేవునితో మీ ఆత్మీయ ఎదుగుదలకు సహాయపడని యెడల మీరు మరొకటి దొరికేంతవరకు వెతకండి. సంఘములు, డాక్టర్లవలె, అన్నియు మంచి సంఘములు కావు, కానీ అవన్నియు చెడ్డవి కూడా కావు. మీకు సరియైన సంఘము కొరకు మీరు వెదకవలసియున్నది. కొంతమంది పెద్ద సంఘము కొరకు చూస్తారు మరికొందరు చిన్న సంఘము కొరకు చూస్తారు. కొంతమంది డినామినేషన్‌కు ప్రాధాన్యతనిస్తారు మరికొందరు ఏ డినామినేషన్ లేని సంఘానికి ప్రాధాన్యతనిస్తారు, అనగా వారు ఏ పెద్ద సంఘమునకు చెందినివారుగా ఉండరు. మీకు బలమైన సంఘ సమర్పణ ఉండుటయే ఇక్కడ ప్రాముఖ్యమైన విషయంగా ఉన్నది. దీనిద్వారా ఏకమనస్సు కలిగిన వారితో సహవాసం కలిగియుండే అవకాశము పొందుతారు మరియు లోకపరమైన శోధనలను జయించుటకు సహాయపడే సామాజిక స్థాయికి మీరు ఎదుగుతారు.

మీరు క్రైస్తవులుగా ఎదుగుతున్నామని భావించే సంఘమునకు మాత్రమే వెళ్లుటకు ఖచ్చితంగా ప్రయత్నించండి. నూతన విశ్వాసికి అనేకమైన విషయములను నేర్చుకొనుట చాలా ప్రాముఖ్యమైనది. ఒకవేళ అతడు నేర్చుకొనకుండా అభివృద్ధి పొందకుండా ఉంటే అతడు తిరిగి తన పాతమార్గములో వెళ్లుటయనే అపాయంలో పడుతున్నాడని అర్థం.

నూతన విశ్వాసులకు చిన్న బైబిల్ అధ్యయన గుంపులు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. చిన్నగుంపుల్లో, మీకు సాధారణంగా నేర్చుకొనుటకు, ప్రశ్నలడుగుటకు, ప్రార్థనలు చేయించుకొనుటకు మరియు ఇతరుల కొరకు ప్రార్థించుటకు అవకాశము దొరుకుతుంది. మీరు పాల్గొనునట్లు మీ సంఘము మీ కొరకు పెద్దల బైబిలు స్టడీ మరియు గృహకూడికలు నిర్వహిస్తుంది. సంఘములో కేవలం పరిచర్య చేయుటకు మాత్రమే అవకాశము లభించుట కాదుగానీ, క్రీస్తు శరీరం (సంఘం) లోపట మన పరిచర్య భావమును

వ్యక్తీకరించే స్థలముగా ఉపయోగపడుతుంది. కేవలం ఇతరులనుండి పొందుకొనుట మాత్రమే కాక, మీరు ఇతరులకు కూడా ఇవ్వవలసి యున్నది.

## సమర్పణ

సమర్పణ కలిగియుండుట చాలా ప్రాముఖ్యమైనది. ఒకసారి మనము చేసిన తప్పుకు మన జీవితాలు నాశనమగుటను బట్టి తీసుకునే సమర్పణ కాదుగానీ మనం ఎల్లప్పుడు చేసే తప్పుల నిమిత్తము ఒక సమర్పణకు రావాలి. ఒకటి లేక రెండు సార్లు మంచికార్యము చేయుటద్వారా దేవుడు మనకొరకు కలిగియున్న నూతన జీవితమును జీవించుటకు సహాయపడదు. కొన్నిసార్లు మనకు చేయుటకు ఇష్టములేని కార్యమును కూడా దేవుని కొరకు చేయుటకు పట్టుదల కలిగియుండవలెను. మనము ఇందులో పట్టువదలక ఉండవలెను. దేవుడు మీకు ఇంద్రియ నిగ్రహమును మరియు క్రమశిక్షణ గల ఆత్మను అనుగ్రహించెను (2 తిమోతి 1:7) మరియు కేవలం మీరు చేయవలసిన దేదనగా దానిని అభ్యాసం చేయుటయే.

దేవునితో సమయమును గడుపుటలో సమర్పణ కలిగియుండుడి. ఆయన వాక్యమును ధ్యానించుచు వాటిని అర్థము చేసికొనునట్లు సహాయపడే పుస్తకములను చదవండి. బోధన సి.డి.లను, క్యాసెట్టులను మరియు మంచి క్రైస్తవ టీ.వి. కార్యక్రమములను చూసి వినండి. ప్రార్థనలో సమయమును గడపండి. రోజంతా మీ విధానంలో ప్రార్థించుట నేర్చుకోండి. మీకు సంబంధించిన ప్రతి విషయములో దేవుడు ఆసక్తిని కలిగియున్నాడని జ్ఞాపకముంచుకొనుడి మరియు ప్రార్థన అనునది కేవలం దేవునితో సంభాషించుటయే. క్రైస్తవునిగా నీవు ఎదుగుతున్న కొలదీ, దేవునితో మాట్లాడుట మాత్రమే నేర్చుకొనుట కాదు కానీ, ఆయన వద్దనుండి వినుట నేర్చుకుంటావు మరియు నీవు ఆయనతో నడిచే మార్గములో ఉత్తేజభరితమైన పరిమాణం మీ జీవితములో కలపబడుతుంది.

సమర్పణకు సంబంధించిన మరొక ప్రాముఖ్యమైన విషయమేదనగా ఇచ్చుట. దేవుడు మనకు ఎంతో ఇచ్చియున్నాడు గనుక ఆయన ఈలోకములో చేసిన కార్యమునకు ప్రతిగా మనము ఆయనకు తిరిగి ఇచ్చుట సర్వసాధారణమైయున్నది. మీరు సహాయం పొందినట్లయితే తిరిగి మీరు కూడా ఇతరులకు సహాయం చేయుట అనునది సాధారణ కార్యమే మరియు దీనిని చేయుటకు ఒక మార్గమేదనగా ఇచ్చుటకు మీరు సమర్పించుకొనిన విధానములో భాగంగా మీ స్థానిక సంఘమునకు ఇచ్చుట మరియు మీరు విశ్వసించే పరిచర్యలకు కూడా ఇచ్చుట ద్వారా సహాయం చేయుట. మనం ఇచ్చిన ప్రతిసారి, దేవుడు మనకు ఖచ్చితముగా దానికి రెట్టింపు తిరిగి అనుగ్రహిస్తాడు. మనము విత్తిన దానిని కోస్తామని దేవుని వాక్యము సెలవిస్తుంది.

క్రీస్తును అంగీకరించుటకు మరియు ఆయనలో నూతన సృష్టిగా మారుటకు మునుపు ఇచ్చుటను గురించి ఆసక్తి మనకు ఎంతమాత్రము ఉండియుండదు. మనము పక్షపాతము కలవారమై కేవలం ఇతరులు మాత్రమే మనకు ఇవ్వవలెనని ఆశించువారముగా ఉండియున్నాము గానీ, మనం యేసుతో లోతైన ప్రేమను కలిగియున్నప్పుడు మాత్రమే మన హృదయములు మారును.

## పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుట

బాప్తిస్మం పొందుట అనగా సంపూర్ణంగా మునుగుట అని అర్థం. మునుగుట అనగా అందులో ఏదైనా భాగము తెరవబడినప్పుడు పూర్తిగా నింపబడుట అని అర్థము. మీరు తెరవబడినప్పుడు మీరు సంపూర్ణంగా పరిశుద్ధాత్మతో నింపబడుదురు. మీరు యేసును మీ రక్షకునిగా అంగీకరించినప్పుడు మాత్రమే పరిశుద్ధాత్మచే నింపబడుదురు కానీ, మీరు ఎక్కడైనా మీ హృదయంలో ఆయనకు స్థానము కల్పించుటకు సిద్ధముగా లేని యెడల ఆయన మిమ్మును పూర్తిగా నింపడు.

మీరు పరిశుద్ధాత్మను కలిగియున్నారు కానీ, మీకు సంబంధించిన సమస్తమును ఆయన కలిగియుండుటకు ఇష్టపడుతున్నాడు. దేవుడు మిమ్మును తన పరిచర్యలో వాడుకొనుటకు ఇష్టపడుతున్నాడు మరియు అందులో నీవు విజయంపొందుటకు మరియు ఫలవంతముగా ఉండుటకు ఆయన ఆత్మయొక్క శక్తి నీకు అవసరమైయున్నది.

మన అనుదిన జీవితములో జీవించుటకు దేవుడు మనకు తన అసాధారణ వరములను (అసాధారణ శక్తి నుండి ఉత్పన్నమయ్యే బహుమతులు) అనుగ్రహించుటకు ఇష్టపడుతున్నాడు. వరములు విభిన్నమైయుండెను మరియు వాటిని ప్రతిఒక్కరూ పొందుకొనవలెను కానీ, వాటిలో కొన్ని మరి కొన్నింటికంటే శక్తివంతమైనవి, నేను బోధించు వరమును కలిగియున్నాను, ఇతరులు సంగీతములోను, పరిపాలన చేయుటలోను, కృపా పరిచర్యలలోను లేక సహాయక పరిచర్యలోను వరములను కలిగియున్నారు. 1 కొరింథీయులకు 12:7-10వ వచనములలో తొమ్మిది వరములను గురించి వ్రాయబడియున్నది మరియు వాటిని గురించి మనము తెలుసుకొనవలెను. ఈ వరములను గురించి మనము ఇప్పటికే బోధించబడి యున్నాము. అవి జ్ఞానవాక్యము, బుద్ధివాక్యము, విశ్వాసమను వరము, స్వస్థతాశక్తి, అద్భుతకార్యములు, ప్రవచన వరము (దేవుని ఉద్దేశ్యము మరియు దేవుని చిత్తమును అనువదించుట), మంచి లేక చెడు ఆత్మలను వివేచించుట, అన్యభాషలలో మాటలాడుట మరియు భాషలకు అర్థము చెప్పుట.

మనకు ఈ వరములను గురించి అర్థము కానప్పటికీ, ఈ వరముల కొరకు దేవునిని అడిగి వాటిని పొందుకొని సరిగా వాటిని వాడునట్లు మిమ్మును నేను ప్రోత్సహిస్తున్నాను. అనేక సందర్భాల్లో దేవుని వాక్యములో ప్రజలు అన్యభాషలలో (ఆత్మీయ భాషలో) మాట్లాడినట్లు మనము చూస్తున్నాము. మనము అన్యభాషలలో ప్రార్థన చేయుచుండగా, మనము గుప్తమైయున్న రహస్యములను

దేవునితో మాట్లాడుచున్నాము మరియు సంఘ క్షేమాభివృద్ధి నిమిత్తము మనల్ని మనము అభివృద్ధి చేసుకొను నిమిత్తము మాటలాడుచున్నాము. అపోస్తలుడైన పౌలు ప్రతిఒక్కరూ భాషలలో మాటలాడవలెనని ప్రోత్సహించి యున్నాడు (1 కొరింథీయులకు 14:2, 4-5).

ప్రత్యేకముగా, భాషలవరము అనునది అనేక సంవత్సరాలుగా క్రైస్తవులలో విభజన కలిగించుచున్నది. కొంతమంది ఈ రోజులలో భాషలు అవసరమని తలంచుచుండగా మరికొందరు ఇప్పుడు అవసరం లేదని భావించుచున్నారు. నేను ఈ భాషలను నా జీవితములో వ్యక్తిగతముగా అనుభవించియున్నాను మరియు దాదాపు 30 సంవత్సరముల నుండి ఈ భాషలను మాట్లాడుచున్నాను, కాబట్టి ఈ రోజుల్లో క్రైస్తవులకు సంబంధించినవేనని నేను విశ్వసించుచున్నాను. మనకు సహాయకరమైన దేదైనను మనకు అవసరమైయున్నది.

చాలామంది ప్రజలకు ఈ అనుభవం లేనందున మరియు వారికి అర్థం కానందున వాటిని తృణీకరించుచున్నారు. ఇది చాలా తప్పు. మనం బైబిలును చదవవలెను మరియు బైబిలు చెప్పుదానిని నమ్మవలెను.

మీరు పరిశుద్ధాత్మపైన మీదృష్టిని ఉంచాలి గానీ కేవలం వరములమీద కాదని నేను మిమ్ములను హెచ్చరించుచున్నాను. వరములు పొందుకొనవచ్చును. కొంతమంది ప్రజలు వారు చేయవలసిన దానికంటే భాషలమీదను మరియు ఇతర వరముల మీదను దృష్టినుంచుదురు. మనము ఒక జత మేజోళ్ళు కొనుటకు వెళ్లునప్పుడు, ఆ షాపులోనికి వెళ్లి భాషల జత కొరకు అడుగము. మనము మేజోళ్లు కొనినప్పుడు వాటితో పాటు భాషలు వస్తాయి. పరిశుద్ధాత్మ విషయంలో కూడా ఇది సత్యము. మీ జీవితంలో అనుదినము దేవుని అధిక ప్రసన్నత కొరకు వేడుకుంటే సరియైన సమయంలో భాషలతో పాటు ఇతర వరములను కూడా మీరు పొందుకుంటారు.

## దేవుని బహుమానములను కాక, ఆయన సన్నిధిని వెదకుము

దేవుడు మీకొరకు మంచి కార్యములు చేయుటకు ఇష్టపడుతున్నాడు. ఆయన మీ కొరకు అనేక ఆశీర్వాదములను కుమ్మరించవలెనని కోరుతున్నాడు, కానీ ఆయన ఎవరైయున్నాడనే విషయం ఆయన మీకొరకు ఏమి చేయగలడనే విషయం కంటే ప్రాముఖ్యమైనది. దేవుడు మనము ఊహించేదానికంటే అద్భుతకరుడు మరియు ఆయన సన్నిధిని అనుభవించుట ఆశ్చర్యకరము. ఆయన ముఖకాంతిని వెదకుచుండగా, ఆయన హస్తము మీకొరకు చాచబడియున్నదని మీరు కనుగొందురు. మీరు కేవలం ఆయన హస్తమును మాత్రమే వెదకిన యెడల మీరు ఆయనను అవమానపరచినట్లవుతుంది. దేవుడు కానీ, మరెవరైనా ఇతరుల ప్రయోజనము కొరకు వాడబడుటకు ఇష్టపడరు.

మీరు కోరుకొనిన లేక మీకు అవసరమైన దానిని గురించి దేవునిని అడుగుము మరియు అది నీకు ఉత్తమమైనదైనచో, ఆయన అనుకూల సమయమందు మీకు అనుగ్రహించును. కానీ ఎల్లప్పుడు మీరు గుర్తుంచుకోవలసిన విషయ మేదనగా అన్నింటికంటే ఎక్కువగా మీరు మీ జీవితములో ఆయన సన్నిధిని కోరుకొన వలసియున్నది. ఆయన సన్నిధికంటే ఎక్కువగా, ఆయన మార్గములు, ఆయన గుణలక్షణములు, ఆయన జ్ఞానము, ఆయన అవగాహన, ఆయన శక్తి మొదలగు వాటిని కోరుకొనవలెను.

దేవుడు సమస్తమైయున్నాడు మరియు ఆయన లేకుండా మనము ఏమీ చేయలేము. యేసు చెప్పెను, “నాకు వేరుగా మీరేమియు చేయలేరు” (యోహాను 15:5).

> ఆయన మూలమునకు ఆయన ద్వారాను ఆయన నిమిత్తమును సమస్తమును కలిగియున్నవి (అనగా సమస్తమును ఆయనతో మరియు ఆయన నుండి ఉద్భవించును మరియు సమస్తము ఆయన ద్వారా

కేంద్రీకృతమై ఆయన ద్వారా ఏర్పడి ఆయనతోనే ముగించబడును). యుగయుగముల వరకు ఆయనకు మహిమ కలుగును గాక! ఆమేన్.
—రోమా 11:36

## నేర్చుకొనవలసినదెంతో ఉన్నది

ఈ చిన్నపుస్తకములో నుండి పంచుకొనునట్లు నాకొరకు మీరు నేర్చుకొనవలసినదెంతో ఉన్నది. మీ విశ్వాసపు క్రమము క్రైస్తవ్యము యొక్క పునాది బోధనలపై ఆధారపడి యున్నదని మీరు నేర్చుకొనవలసియున్నది. నూతన విశ్వాసి కొరకు దాదాపు అన్ని సంఘములలో తరగతులు నిర్వహించబడతాయి మరియు మీరు కూడా దీనిని హాజరు కావాలని నేను మిమ్ములను బలంగా సిఫారసు చేయుచున్నాను. యేసు కన్యక గర్భమున జన్మించియున్నాడని మీరు నేర్చుకుంటారు. ఇది అసాధ్యముగా కనపడుతుందని నాకు తెలియును, గానీ అయినప్పటికీ అది సత్యము మరియు ఎందుకు ఈవిధంగా జరిగిందని తెలుసుకొనుట నీకు ప్రాముఖ్యతయైయున్నది. ఇంకను యేసును గురించి ఎరుగని వారికి సువార్త ప్రకటించబడే విధంగా దేవునికి ఆర్థికంగా నీవు తిరిగి ఇచ్చుట చాలా ప్రాముఖ్యమైనదని మీరు నేర్చుకుంటారు. మీరు ఒకే దైవమైన త్రిత్వమును అనగా తండ్రి, కుమార మరియు పరిశుద్ధాత్మలనే త్రియేక దేవునిని సేవించవలసిన సత్యమును గురించి నేర్చుకొంటావు. దేవదూతల పరిచర్య, యేసురక్తము యొక్క ప్రాముఖ్యతను, దేవునివద్దనుండి వినుట, నీతి, పశ్చాత్తాపం మరియు అనేక ఇతర విషయములను గురించి నీవు నేర్చుకుంటావు.

ఈ పుస్తకములో నేను ప్రతిదానిని గురించి పంచుకోనప్పటికీ, మీ నూతన జీవితములో ప్రాధమిక ప్రాముఖ్యతను సంతరించుకొనిన విషయములను గురించి నేను మీతో పంచుకుంటాను కాబట్టి, మనం ముందుకు వెళ్దాము.

అధ్యాయము 5

# ఒక నూతన మార్గములో ఆలోచించుట

ఒక నూతన మార్గములో ఆలోచించుటను గురించి నేర్చుకొనుట అనునది చాలా ప్రాముఖ్యమైనది. దేవుడు మీ కొరకు మరియు మీ జీవితము కొరకు ఒక మంచి ప్రణాళికను కలిగియున్నాడు, కానీ దానిని గురించి నీవు దేవునితో ఒక నిబంధనను చేయవలెను. సాతాను కూడా మీ కొరకు మరియు మీ జీవితము కొరకు ఒక ప్రణాళికను కలిగియున్నాడు మరియు అది మంచిది కాదు. దొంగ (సాతాను) దొంగతనము చేయుటకు, చంపుటకు మరియు నాశనం చేయుటకు వచ్చును (యోహాను 10:10). సాతాను అన్నిరకాలైన చెడు తలంపులను మీ మనస్సులలో పెట్టును మరియు మనము అతనిని నమ్మి అతనితో సమ్మతించుదమనే నిరీక్షణను కలిగియున్నాడు. ఈవిధంగా అతడు ప్రజలను మోసపరచి వారి జీవితములలో ప్రవేశమును సంపాదిస్తాడు.

> మీరు ఈ లోక (ఈ యుగపు) మర్యాదను (పైకి కనపడే ఆచారములను మరియు లోకాచారమునకు అనుగుణముగా) అనుసరింపక, (మీ విషయములో) ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు (పూర్తిగా) మారి నూతనమగుట (దాని నూతన ఆదర్శములు మరియు నూతన ప్రవర్తన) వలన రూపాంతరము (మార్పు) పొందుడి. —రోమా 12:2

మన ఆలోచనా విధానము మారనంతవరకు మన జీవితములు మారవని లేఖనములు స్పష్టముగా తెలియజేయుచున్నవి. మీకు నూతన జీవితము కావాలంటే, మీరు నూతన మార్గములో ఆలోచించవలెను. మనలో ప్రతిఒక్కరి గురించి దేవునికి ఒక మంచి ప్రణాళిక ఉన్నది, కానీ మనకు సరియైన ఆలోచనా విధానము యొక్క ప్రాముఖ్యతను నేర్చుకొననప్పుడు మాత్రమే దాని నెరవేర్పును మనము చూస్తాము.

## మీ ఆలోచనలను మీరు నియంత్రించగలరు

నేను ఒకప్పుడు నేనేమి ఆలోచిస్తానో దానిని గూర్చి నేనేమి చేయలేనని నావలె మీరు కూడా బహుశా అనుకొని ఉంటారు. అది సరియైనది కాదు. మీరు దేనిని గురించి ఆలోచిస్తారో లేక దేనిని గురించి ఆలోచించరో అనే విషయమును మీరే ఎన్నుకుంటారు మరియు మీరు చాలా జాగ్రత్తగా దానిని చేయవలెను. మనస్సు ఎక్కడికి వెళ్తుందో దానినే మనిషి అనుసరిస్తాడు. మనం దేనిని తినాలని ఆలోచించుట ప్రారంభిస్తామో దానినే మనము అనుభవిస్తాము. బహుశా ఐస్క్రీమ్, బిస్కట్ లేక మరే తినుబండారమైనా, దానిని గురించి మనం ఎంతగా ఆలోచిస్తామో అంతగా దానిని తినాలని ఆశించి దానిని పొందుకొనుటకు నిర్ణయించుకుంటాము. దానిని గురించి మనం ఎక్కువగా ఆలోచిస్తే, మనం కారులో ఎక్కి ఎన్ని మైళ్లదూరమైనా ప్రయాణించి దానిని పొందుకుంటాము, కానీ దానిని తినుటకు ఎంత సమయం మరియు డబ్బు వృధా చేసామనే విషయమును గురించి తరువాత బాధపడతాము.

ఎవరైన మనపట్ల తప్పు చేసినయెడల దానిని గురించి మనము తిరిగి మరలా ఆలోచించి వారు మనల్ని ఎంతగా బాధపరచారో తలంచుకొనుచు వారిమీద భయంకరమైన కోపమును తెచ్చుకుని ఉద్రేకపూర్వకంగా

నిరాశపడతాము. మన ఆలోచనలు మన ఉద్రేకములను ప్రభావితం చేసి మనం మాట్లాడినపుడు అవి మాటలుగా మారతాయి

ఈసారి ఎప్పుడైనా మీరు మానసికంగా బాధపడుతున్నప్పుడు మీరు దేనిని గురించి ఆలోచిస్తున్నారనే విషయమును మిమ్మును మీరు ప్రశ్నించుకుంటే మీ ఆలోచనలు మరియు మీ భావనల మధ్య అనుసంధానమును మీరు కనుగొంటారు.

మనం సాతానుతో చేసే యుద్ధమునకు మన మనస్సే రణరంగము. 2 కొరింథీ 10:4-5 మనకు బోధిస్తున్నదేదనగా మన చెడు ఆలోచనలను మరియు ఊహలను తీసివేసి వాటిని యేసుక్రీస్తు స్వాధీనపరచవలెను. అనగా దేవుని వాక్యప్రకారముగా మన ఆలోచనలు ఉండవలెను. ఏదైనా క్రీస్తు బోధనలతో సమ్మతించనియెడల వాటిని మన మనస్సులలోనుండి తొలగించి అది సాతాను నుండి వచ్చే అబద్ధాలుగా కొట్టివేయవలెను. మీ శత్రువు (సాతాను) మీ మనస్సులను నియంత్రించుచున్న యెడల వాడు మీ జీవితమును మరియు మీ గమ్యమును కూడా నియంత్రించగలడు.

ఉదాహరణకు, మీకు ఆత్మహత్య చేసుకోవలెననే ఆలోచన వచ్చినప్పుడు మీలో ఆలోచన పుట్టించిన వాడు దేవుడు కాడు. మీరు జీవించి మీ జీవితములో ఆనందించవలెనని ఆయన కోరుతున్నాడు. మీలో మంచిలేదు లేక ఎవరూ నిన్ను ప్రేమించరు అను ఆలోచనలు మీకు వచ్చినయెడల అవి దేవుని నుండి వచ్చునవి కావు ఎందుకంటే అవి దేవుని వాక్యముతో సమ్మతించబడవు.

## ప్రతికూల ఆలోచన

ఎటువంటి ప్రతికూల ఆలోచనయైనను వచ్చినయెడల చాలా జాగ్రత్తగా ఉండుము. మీ జీవితమునకు సంబంధించిన దేవుని ప్రణాళిక ఎప్పుడు

ప్రతికూలంగా ఉండదు. ఒక గ్లాసులో సగం ఖాళీగా ఉండుటను చూచుటకంటే పూర్తిగా నిండియున్న దానిని చూచుట మంచిది. అనుకూలంగా ఉండుట అనునది ఎవరినీ బాధపరచదు.

ఇంతవరకు మీ జీవితం ఎలా ఉన్నప్పటికీ మీ భవిష్యత్తును గురించి మీరు అనుకూల దర్శనమును కలిగియుండవలెను. దేవునితో సమ్మతింపబడి మీ జీవితములో మంచి విషయాలు జరుగుతాయని విశ్వసించుము. నేను ఒకప్పుడు ఉన్నట్లుగా మీరు కూడా ప్రతికూల వ్యక్తిగా ఉన్నట్లయితే, అనుకూలంగా ఆలోచించుటకు కొంత అభ్యాసం అవసరం. నేను చాలా ప్రతికూల వాతావరణంలో పెరిగాను మరియు ఎల్లప్పుడు ఏదైనా నాశనం సంభవిస్తుందేమోననే ఆలోచనలతో నిండియుండేదాన్ని కానీ, తరువాత నేను మన ప్రతికూల ఆలోచనల ద్వారానే సమస్యలు వస్తాయని నేర్చుకొనియున్నాను.

> బాధపడువాని దినములన్నియు శ్రమకరములు (చింతాక్రాంతమైన ఆలోచనలతో మరియు భయములతో నిండియుండును). సంతోష హృదయునికి నిత్యము విందు (పరిస్థితులతో పనిలేకుండా) కలుగును.
> —సామెతలు 15:15

మొదటిసారి పరిశుద్ధాత్మ దేవుడు ఈ లేఖనమువద్దకు నన్ను నడిపించినప్పుడు, నాలో ఉన్న భయములు ఏమిటో నేను గుర్తించలేదు, కానీ అవి ప్రతికూలమైన మరియు భయముతో కూడిన ఆలోచనలు కాబట్టి వాటిద్వారా ఏదైనా చెడు జరుగబోతుందని నేను నేర్చుకొనియున్నాను. చాలాసార్లు నాకేమి జరుగుతుందని నేను ఊహించేదానినో అదే నా జీవితంలో జరిగేది మరియు నాకు చాలా సమస్యను కలిగించేది. నా జీవితంలో మార్పుకలగవలెనని తలంచేదానిని మరియు దానిని దేవుడెందుకు మార్పుకలిగించడం లేదో నాకర్థమయ్యేది కాదు, కానీ

ఆయన నా జీవితమును మార్చుటకు ముందు నా ఆలోచనా విధానమును మార్చుకొనవలెనని నేను చివరగా గుర్తించాను.

దేనిని గురించి...అనగా మీ భవిష్యత్తు లేక మీ గడిచిన జీవితమును బట్టియైనను ప్రతికూలంగా ఉండవద్దు. మీరు దేవునిని నమ్మినట్లయితే మీ గడిచిన జీవితము కూడా దేవుని సంపూర్ణ ప్రణాళికలో భాగంగా మార్చబడుతుంది. మీరు చేసిన ప్రతి పొరపాటు మిమ్మును మంచి జ్ఞానముగల వ్యక్తిగా మార్చుతుంది. మీరు వాటి ద్వారా నేర్చుకొని అదే పొరపాటును మరలా చేయకుండా నిర్ణయించుకోండి. మీ ఆర్థిక విషయములను గురించి, స్నేహితులు, కుటుంబం, మీరు చూసే విధానం, మీరు కలిగియున్న లేక కలిగియుండని ఉద్యోగం, మీరు నివసించే ప్రదేశం, మీరు నడిపించే కారు లేక దేనిని గురించైనా ప్రతికూల ఆలోచనలను కలిగియుండకుము. అనుకూలమైన స్వభావమును వృద్ధి చేసికొనుము మరియు అది మీకు అనుకూలమైన మరియు శక్తివంతమైన జీవితమును కలిగియుండుటకు సహాయపడుతుంది.

## చింతించవద్దు లేక విచారపడవద్దు

చింతించుట లేక విచారించుట అనునవి రెండు రకాలైన ఆలోచనా విధానములు మరియు అవి చాలా చెడ్డవి. విచారించుట వలన ఏమాత్రం మంచి జరుగదు కానీ, దాని వలన చాలా హాని కలుగుతుంది. మీ సమస్యలను దేవుడే చూచుకొనునట్లు మీ విచారములన్నిటినీ దేవునిపై నమ్మికయుంచుట ద్వారా స్థానభ్రంశం చెందించండి. చింతించుట వలన మీరున్న వయస్సుకంటే ఎక్కువగా కనపడునట్లు చేస్తుంది, మీరు తలనొప్పి మరియు కడుపు నొప్పి సమస్యలతో బాధపడుట మాత్రమే కాక దానితో జీవించుట కూడా కష్టమైపోతుంది. ఇది నీ జీవితంలో జరుగుట దేవుని చిత్తము కాదు.

మిమ్మల్ని గురించి మీరు జాగ్రత్త తీసుకొనుటకు మరియు తరువాత ఏమి చేయాలనే విషయం గురించి ఆలోచించుటకు అలవాటుపడియున్నారు గనుక చింతించకుండా ఉండుట అనునది చాలా కష్టంగా ఉండవచ్చు గానీ, ఇప్పుడు మీరు నూతన మార్గములో జీవించుట నేర్చుకొనుచున్నారని జ్ఞాపకముంచుకోండి.

దేవునితో సంబంధాన్ని కలిగియుండని ప్రజలు చింతించవలెనని కోరవచ్చు గానీ మీరు చింతించవద్దు. దేవుడు మీ పక్షమున ఉన్నాడు మరియు మీచింత యావత్తును ఆయన మీద వేయుడని మరియు ఆయన మీ చింతలన్నిటిని తీర్చుదునని చెప్పుచున్నాడు (1 పేతురు 5:7).

విచారపడుట అనగా రేపటిని గురించి చింతించుచు గడపడం. ఏనాటి కీడు ఆనాటికి చాలును కాబట్టి మీరు చింతపడవద్దు అని యేసు చెప్పెను (మత్తయి 6:34). ప్రతిపని చేయుటకు సమయము కలదు కాబట్టి ఏది ఎప్పుడు చేయవలెనో నీకు తెలియును కానీ, అప్పటివరకు మీకు ఏమి చేయవలెనో తెలియకపోవచ్చు. ఆయనపై నమ్మికయుంచుట నేర్చుకొనుమని దేవుడు కోరుతున్నాడు. ఆయన ఎప్పుడూ ఆలస్యం చేయడు, అలాగే ముందుగా కూడా దేనిని చేయడు. ఒక నూతన విశ్వాసికి ఈ వేచియుండుట అనునది చాలా కష్టతరమైనది ఎందుకనగా దానికి మీరు అలవాటు పడలేదు. ఏదిఏమైనప్పటికీ, కొంతసమయం తరువాత, దానిని ప్రేమించుట ప్రారంభిస్తారు. మీ మనస్సు దానికి అలవాటు పడిపోతుంది గనుక ప్రతిరోజు తరువాత జరుగబోయే దానిని గురించి చింతించకుండా స్వేచ్ఛగా జీవించుట ప్రారంభిస్తారు.

ప్రతిసారి మీరు చింతించునట్లు శోధించబడుతారు కాబట్టి సాతానుతో మీరు దేవుని బిడ్డయని మరియు ఆయన మిమ్మును జాగ్రత్తగా చూచుకొనునట్లు వాగ్ధానం చేశాడని చెప్పవలెను.

మీ మనస్సును నూతనపరచుకొనుటకు మార్గమును దేవుని వాక్యమును చదువుట మరియు ధ్యానించుట యందు కనుగొందువు. మంచి మరియు చెడు ఆలోచనల మధ్య వ్యత్యాసమును నేర్చుకొనుటకు ఇది మార్గమైయున్నది. ఉదాహరణకు, ఒకవ్యక్తి కుటుంబంలో బీదరికము ఉన్నది గనుక వారి జీవితమంతయు బీదరికంలోనే గడపాలని అనుకొనవచ్చు కానీ, దేవుని వాక్యమును ధ్యానించుట ద్వారా ఇది కేవలం అసత్యమని కనుగొందువు. దేవుని సహాయంద్వారా మరియు ఆయన సూత్రములను మీ ఆర్థిక జీవితములో అన్వయించుకొనుట ద్వారా మీ బీదరికమనే చక్రమును విరుగగొట్టవచ్చు మరియు మీ జీవితంలోని ప్రతి పరిస్థితిలో మీకు సరిపోయినంతకంటే ఎక్కువ ధనమును కలిగియుండవచ్చు. మీ ఆత్మ వర్ధిల్లుచున్న కొలదీ మీరు మీ ఆరోగ్యముతో పాటు అన్ని విషయములలోను వృద్ధి చెందవలెనని దేవుని వాక్యము తెలియ పరుస్తుంది (3 యోహాను 2). మీ ఆత్మలో మీరు పరిపక్వము చెందుతు దేవునియందు విధేయతతో నడుచుచున్న యెడల మీరు సరిగాను మరియు జ్ఞానముతోను వాడబడునట్లు ఆయన మీకు సమస్తమును అనుగ్రహించును.

దేవుడు మీ అవసరతలను తీర్చును మరియు మీరు భయములో జీవించవలసిన అవసరం లేదు. మీకు ఉద్యోగము కావాలంటే, మీరు ప్రార్థించిన యెడల మీకు ఉద్యోగము దొరుకుతుంది. ఆయన మీకు తన అనుగ్రహమునిచ్చి మీకు పట్టుకొనిన ప్రతివస్తువులో అభివృద్ధి మరియు విజయం కలుగునట్లు సహాయపడును.

యేసు మీరు ఒక మంచి జీవితమును కలిగియుండవలెనని ఆశించుచున్నాడు. ఆయన మరణించి మీకు అనుగ్రహించిన జీవితములో ఆనందించవలెనని కోరుతున్నాడు. జ్ఞానమును పొందుకొనుము, అవగాహనను పొందుకొనుము, వివేచన మరియు హెచ్చరికను పొందుకొనుము. జ్ఞానం లేక ప్రజలు నశించుదురు, కాబట్టి దాని కొరకు రోదించండి. యేసుక్రీస్తే దేవుని వద్దనుండి

వచ్చిన జ్ఞానము (1 కొరింథీయులకు 1:30). ఆయన మార్గములలో మీరు నడుచునట్లు మీలో జ్ఞానము కొరకు దేవునిని వేడుకొని నిలచి మీ మనస్సును ప్రకాశింప నియ్యుడి. “జ్ఞానము ముత్యముల కన్న శ్రేష్ఠమైన విలువగల సొత్తులేవియు దానితో సాటి కావు.” (సామెతలు 8:11).

నేను వ్రాసిన పుస్తకాల్లో ఉత్తమంగా అమ్ముడైన పుస్తకం మనస్సే *ఒక రణరంగం.* మీరు వీలైనంత త్వరగా ఈ పుస్తకమును చదవవలెనని నేను సిఫారసు చేస్తున్నాను. మీ ఆలోచనను నూతన పరచుకొనుట వలన మీరు కొంతసమయం యుద్ధంలో ఉండవచ్చు కానీ వదిలిపెట్టవద్దు. విడువక దేవునిని వెదుకువారు బహుమానము పొందుదురు.

అధ్యాయము 6

# ఒక నూతన మార్గములో మాట్లాడుట

శక్తిని ఉత్పత్తి చేయుటకు మాటలు పాత్రలవంటివి. అవి సృష్టింపజేయు లేక నశింపచేయు శక్తిని మోస్తాయి. ఆదియందు దేవుడు మాట్లాడినప్పుడు ఆయన మంచివాటిని సృష్టించాడు మరియు మనము ఆయన ఇచ్చిన ఉదాహరణనే అనుసరించాలి.

> ఒకని నోటి ఫలముచేత వాని కడుపునిండును. తన పెదవుల ఆదాయము చేత వాడు తృప్తినొందును (మంచి లేదా చెడు ఫలము).
>
> జీవమరణములు నాలుక వశము. దానియందు ప్రీతిపడువారు దాని ఫలము (మరణము లేక జీవము) తిందురు.
>
> —సామెతలు 18:20-21

ఈ లేఖనములను జాగ్రత్తగా పరిశీలించినప్పుడు మన మాటలకు పర్యవసానము కలదని ఖచ్చితముగా తెలియజేస్తుంది. కొన్ని మంచిని మరికొన్ని చెడును కలిగిస్తాయి. మాట్లాడుటకు మన నోటిని తెరచినప్పుడు మన మాటల యొక్క శక్తిని మనము గుర్తించాలి. మన ఆలోచనలు మాటలుగా మారును మరియు సాతాను మన మనస్సులలో ప్రతికూల ఆలోచనలు పుట్టించుటకు ఇది ఒక ప్రధాన కారణం. ఆ ఆలోచనలను మన స్వంత ఆలోచనలుగా మనం

తీసుకుంటామని అతడితో మాట్లాడుతామని అతడికి తెలుసు మరియు మన జీవితాలలో అతడు చెడు కార్యములు చేయుటకు మనము ద్వారము తెరచుచున్నాము.

> నోటిని నాలుకను భద్రముచేసికొనువాడు శ్రమలనుండి తన ప్రాణమును కాపాడును.
>
> —సామెతలు 21:23

ఈ లోకంలో అతి గొప్ప శోధన ఏదనగా మనం వేటిని చూస్తామో లేక భావిస్తామో వాటిని గురించి మాట్లాడుతాము కానీ, మనం కలిగియుండవలసిన దేవుని వాక్యము దేనిని చెప్తుందనే విషయమును గురించి మాట్లాడాలని దేవుడు కోరుతున్నాడు. మీ పరిస్థితులను మీరు నిర్లక్ష్యం చేయాలని నేను మీకు సలహానివ్వడం లేదుగానీ, మీరు వాటిని జయిస్తారని చెప్తున్నాను మరియు మీ సమస్యలను ఎదుర్కొన్నప్పుడు వాటితో మీరెలా మాట్లాడుతున్నారనే విషయంలో చాలా చేయవలసియున్నది.

11 రోజుల ప్రయాణం చేయుటకు ఇశ్రాయేలీయులు అరణ్యములో ప్రారంభించిన ప్రయాణం ముగించుటకు 40 సంవత్సరాలు పట్టింది. వారు అదే పర్వతముల చుట్టు తిరుగుతున్నారు గానీ ముందుకు సాగలేదు. వారు చాలా సమస్యలను కలిగియున్నారు గానీ వాటిలో ప్రధాన సమస్య సాకులు చెప్పుట. ప్రతిసారి వారికి అనుకూలంగా పరిస్థితులు లేనప్పుడు గొణుగుతున్నారు. మనం అరణ్యములో ఉన్నప్పుడు మరియు పర్వతముల మీద ఉన్నప్పుడు కూడా దేవునిని స్తుతిస్తూ ఆనందించాలని దేవుడు కోరుతున్నాడు. సమస్యల్లో ఉన్నప్పుడు మనం దేనిని పలుకుతామో దాని ద్వారానే మనం ఆ సమస్యల్లో ఎంతకాలం చిక్కుకుంటామనే విషయాన్ని నిర్ణయిస్తుంది.

ఇది మీకు చాలా క్రొత్తగా అనిపించవచ్చు, కానీ మీ మాటల్లో శక్తి ఉంది. రోమా 4:17 ఇలా చెప్పునదేమనగా ఉనికిలో లేని వాటిని ఉన్నట్లుగా పిలిచే దేవునిని మనము సేవిస్తున్నాము. ఏది జరగాలని ఆయన అనుకుంటాడో వాటిని చూస్తాడు మరియు అవి ఇప్పటికే జరిగినట్లు వాటిని గురించి మాట్లాడును. దీనిని చేయుటకు మీరు విశ్వాస నేత్రములతో చూడవలెను. ఇంకను చూడని దానిని మరియు స్వాభావికముగా జరుగని దానికి విశ్వాసము వాస్తవ రూపమును కలిగిస్తుంది. విశ్వాసము దేవుని వాగ్ధానములను తీసుకొని అవి నిజమైనట్లుగానే పనిచేస్తుంది!

మనము సమస్యలను కలిగియున్నట్లయితే దేవుడు మనలను వాటినుండి విడిపించునని మనం దేవునిని నిజంగా విశ్వసిస్తాము గనుక మనము ఇప్పుడు సంతోషంగా ఉన్నాము. విశ్వాసము ద్వారా దానిని కలిగియున్నాము గనుక ఒక మార్పు కలిగేంతవరకు మనం వేచియుండవలసిన అవసరం లేదు. దేవుడు మన పక్షముగా పనిచేయుచున్నాడు గనుక మన హృదయాంతరంగములో దీనిని ఎరిగియున్నాము.

ప్రవక్తయైన యెహెజ్కేలు చుట్టూ చూసినప్పుడు, అతడు సమస్తమును నిర్జీవంగా, ఎండిపోయిన ఎముకలన్నియు చూసియున్నాడు మరియు అవి తిరిగి జీవమును పొందగలవా అని దేవుడు అతనిని అడిగాడు. యెహెజ్కేలు దేవునితో "నీకే తెలియును ప్రభువా" అనెను. దానికి ప్రత్యుత్తరముగా దేవుడు అతనికి ఈ ఎముకలతో ప్రవచనమెత్తి దేవుని వాక్యమును వినుమని చెప్పెను. యెహెజ్కేలు ఆజ్ఞాపించబడిన రీతిగా ప్రవచనమెత్తి పలుకగా ఎముకలన్నియు ఒకదానితో ఒకటి కలుసుకొనెను. వాటిమీద మాంసము మరియు కండరములు ఏర్పడగా గొప్ప మహా సైన్యము వలె వారి పాదముల మీద నిలబడెను (యెహెజ్కేలు 37). దేవుని వాక్యముయొక్క శక్తికి ఎంత గొప్ప ఉదాహరణ.

# గొంతెత్తి దేవుని వాక్యమును పలుకుట

ప్రజలయొక్క అనుదిన ఆత్మీయ క్రమశిక్షణలో భాగంగా ఒక ఉద్దేశ్యపూర్వకముగా ప్రజలు దేవుని వాక్యమును గొంతెత్తి పలకాలని నేను ప్రతిచోట బోధిస్తాను. దేవుడు నాకు బోధించిన విషయాల్లో అతి ప్రాముఖ్యమైన విషయాల్లో ఒకటి మరియు నా మనస్సును నూతనపరచుకొనుటకు మరియు నా జీవితమును మార్చుకొనుటకు నాకెంతో సహాయపడిందని నేను చెప్పగలను.

దేవుని వాక్యము ఆత్మ ఖడ్గమైయున్నది. సాతానుకు వ్యతిరేకముగా ఉపయోగించే ఆయుధాలలో ఇది చాలా గొప్పది. దేవుడు వాక్యము వద్ద వాడు భయపడి వణకును. లూకా సువార్త 4వ అధ్యాయములో యేసు సాతాను ద్వారా శోధింపబడుటను చూస్తాము. ఆయన అరణ్యములో ఉండి చాలా రోజులు భోజనము చేయలేదు మరియు అటువంటి పరిస్థితిలో సాతాను అతని హృదయముతో ఆలోచనలు కలిగించుట ప్రారంభించింది. చెప్పిన ప్రతిసారి సాతాను యేసుతో అబద్ధములు చెప్పింది, యేసు దానికి ప్రత్యుత్తరముగా “ఇలా వ్రాయబడింది” అని చెప్తూ వాక్యమును నోటితో పలికినందువలన అబద్ధములు నిలువలేదు. ఆయన చూపించిన ఉదాహరణను మనం అనుసరించుట నేర్చుకొనినప్పుడు మన విజయపథంలో మనం బాగుగానే ఉంటాము.

మీరు దేనిని పలుకుతున్నారో దానిపై మీరు ధ్యాసనుంచుటకు సిద్ధంగా ఉన్నారా? ఒకవేళ అలా ఉన్నట్లయితే మిగిలిన మా వంటి వారివలె మీ జీవితంలో కూడా కొన్ని సంగతులు జరుగుట మీకు ఇష్టం ఉండకపోవచ్చు. కేవలం మనం మాట్లాడే పద్ధతిద్వారా ఆనందము మరియు సమాధానము యొక్క స్థాయి పెరగవచ్చు లేక తగ్గవచ్చని నేను నమ్ముతాను. నేను సరిగాఉన్నట్లయితే, మీకు విచారమును కలిగించే మాటలకంటే ఆనందమును కలిగించే మాటలు ఎందుకు మాట్లాడకూడదు?

విశ్వాసముతో మాట్లాడుట అనునది మీ నూతన జీవితములో ఒకభాగము కాబట్టి, ఇప్పుడే ప్రారంభించండి. మీరు ఈ విధంగా పలుకుతూ ఉండవచ్చు:

దేవుడు నన్ను ప్రేమించుచున్నాడు మరియు నా జీవితములో మంచి ప్రణాళికను కలిగియున్నాడు.

నేను ఎక్కడికి వెళ్లినా అక్కడ ప్రేమను పొందుతాను.

నేను చేయిపెట్టిన ప్రతిచోట అభివృద్ధి మరియు విజయం కలుగును.

దేవుడు నాకొరకు సరియైన ద్వారములు తెరచును మరియు చెడు ద్వారములను మూయును.

నేను జ్ఞానములో నడుచుదును.

నేను సమాధానముతో నిండియున్నాను.

నేను ఆనందముతో నిండియున్నాను.

నేను ప్రేమలో నడుచుదును.

ఈరోజు నాకు ఏదో ఒక మంచికార్యము జరుగనైయున్నది.

నా పిల్లలందరు దేవునిని ప్రేమించుదురు మరియు సేవించుదురు.

నా వివాహ జీవితము ప్రతిరోజు ఉత్తమముగా మారును.

నేను వెళ్లిన ప్రతిచోట ఆశీర్వాదకారణంగా ఉందును.

ఈ చిట్టా ఖచ్చితముగా ముగింపులేకుండా ఉండును. దేవుడు పలికిన దానినే మీరును పలుకునట్లు చూచుకొనండి. దేవునితో అంగీకారములోనికి వచ్చుట ద్వారా మీకు ఒక నూతన ప్రపంచము తెరవబడును. అది దేవుని ప్రణాళికను క్రియా రూపములోనికి తెచ్చును, మరియు దీనిని ఆపుటకు సాతాను ఏమియు చేయలేదు.

## అధ్యాయము 7

# మీవైపు చూచుటలో ఒక నూతనమార్గము

నిన్ను నీవు ఎలా చూచుకొందువు? మీ స్వంత ప్రతిబింబము అనునది మీ హృదయమనే పలకమీద వెూసుకెళ్లే ఫోటో వంటిది. ప్రజలకు అనేక సంవత్సరములనుండి చేయుచున్న పరిచర్య అనుభవములో చాలామంది వారిలో వారినే వారు ఇష్టపడరనే విషయమును నేను కనుగొన్నాను. అనేక సంవత్సరాలుగా నన్ను నేనే ఇష్టపడే దానిని కాదు మరియు ఆ భావమే నా జీవితమును విషపూరితం చేసింది. దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడు మరియు నిన్ను నీవే ప్రేమించుకొనవలెనని కోరుతున్నాడు. పక్షపాత ధోరణిలో కాదుగానీ ఒక ఆరోగ్యకరమైన మార్గములో చేయవలెను. నీవు కలిగియుండని దానిని నీవు ఇతరులకు ఇయ్యలేవు. దేవుడు మనల్ని ప్రేమించుచున్నాడు మరియు ఆ ప్రేమచే మనల్ని స్వస్థపరచవలెనని కోరుతున్నాడు మరియు మనద్వారా ఆ ప్రేమను ఇతరులలోనికి ప్రవహింపచేయవలెనని కోరుతున్నాడు. నిన్ను నీవు సరిగా ప్రేమించుకొనుటకు దేవుడు నీకొరకు కలిగియున్న ప్రేమను నీవు నిరాకరించినయెడల, నీవు ఎన్నడూ ఇతరులను ప్రేమించలేవు.

మీ సామర్థ్యము మీద మిమ్మును గురించిన మీ ఆలోచన ఆధారపడియున్నదా? మనలో అనేకమంది ఇదే ఆలోచనలో ఉన్నట్లయితే మన సామర్థ్యము ఎల్లప్పుడు స్థిరంగా ఉండదు గనుక మన ఆలోచన కూడా సరియైనది కాదు. మనం

అసంపూర్ణమైన మానవులము కాబట్టి మనం తప్పులు చేస్తాము. మనం ఎప్పుడు సరియైన పనులనే చేయాలని అనుకుంటాం గానీ ఎల్లప్పుడు వాటిని తలక్రిందులు చేస్తాము. అందువలనే మనకు యేసు అవసరమైయున్నాడు. మన బలహీనతలలో ఆయన తన బలమును పరిపూర్ణముగా చూపించును.

నీవు దేవునికెప్పుడు ఆశ్చర్యం కలిగించవు. ఆయనతో తన సంబంధములోనికి నిన్ను ఆహ్వానించినప్పుడు నీవు ఎలా ఉన్నావో ఆయన ఎరిగియున్నాడు. మన జీవితంలో మనం చేసే ప్రతి పొరపాటును ఆయన ఎరిగియున్నాడు మరియు ఏది ఏమైనప్పటికీ ఆయన మనల్ని ప్రేమించుచున్నాడు మరియు కోరుతున్నాడు. మీపై మీరు ఎక్కువ కఠినముగా ఉండవద్దు. ప్రతిదినము దేవుని కృపను పొందుటను నేర్చుకొనండి. ప్రతిరోజు లేచి దేవుని మహిమార్థమై మీరు చేయగలిగిన దానిని చేయుడి. దేవుడు మిమ్ములను ప్రేమించునట్లు చేయుటకు కాక ఆయనను మీరు ప్రేమించుచున్నారు గనుక మీరు ఉత్తమమైన దానిని దేవుని కొరకు చేయండి. ఆయన మిమ్మును ఇప్పటికీ తన చిత్తప్రకారము బహుగా ప్రేమించియున్నాడు మరియు మీ యెడల ఆయన ప్రేమ పరిపూర్ణమైనది. ప్రతి రోజు ముగింపులో మీ ప్రతి పాపము మరియు పొరపాటు నిమిత్తము దేవునిని క్షమించుమని వేడుకొని, మంచిగా నిద్రించండి మరియు తరువాత రోజును తాజాగా ప్రారంభించండి.

సాతాను మీకు వ్యతిరేకముగా ఉన్నాడు కానీ, దేవుడు మీ పక్షమున ఉన్నాడు. నీవు దేవుని పక్షమున ఉండవలెను ఎందుకనగా ఇద్దరు సమ్మతించిన యెడల వారు బలవంతులగుదురు. దేవుని దృష్టిలో నీవు ప్రశస్తమైనవాడవు, మరియు దేవునికొరకు ఉపయోగపడే అనేక తలాంతులను నీవు కలిగి యున్నావు. మీకు తప్పు జరుగుతుందని అనుకునే ప్రతి ఆలోచనవైపు నీవు తిరుగకుము. నీవు ఎంతదూరము ప్రయాణించవలెననే విషయమును గురించి

ఆలోచించకుము–మరియు నీవు ఎంతదూరము వచ్చావో తెలుసుకొనుము. ఇప్పుడు నీవు యేసుక్రీస్తులో విశ్వాసివైతే మరియు ఇది నీ జీవితములో అద్భుతము యొక్క ప్రారంభమైయున్నది.

## నీతిని అవగాహన చేసికొనుట

యేసులో విశ్వాసము కలిగియుండుట ద్వారా నీతిమంతునిగా (దేవునితో సరిగా నిలుచుండుట) మారుదుము, గానీ మనక్రియలద్వారా కాదు. ఇది దేవుని వరము మరియు నీవు యేసును నీ రక్షకునిగా అంగీకరించినప్పుడు నీవు పొందుకుంటావు.

దీనిని బలపరచే అనేక లేఖనములు కలవు. మిమ్మును ప్రోత్సహించుటకు నేను మీకు కొన్నింటిన వ్రాయుచున్నాను:

> ఎందుకనగా మనమాయనయందు (ఆయన మంచితనము ద్వారా, ఆయనతో సరియైన సంబంధములో గుర్తింపబడిన వారముగాను, అంగీకరింపబడిన వారముగాను ఉండుటకు) దేవుని నీతి (మారునట్లు, ఉనికిని కలిగి యుండునట్లు మరియు ఉదాహరణగా) అగునట్లు పాపమెరుగని ఆయనను (వాస్తవముగా) మనకోసము పాపముగా చేసెను.
>
> —2 కొరింథీయులకు 5:21

ఆహా! ఎంతగొప్ప లేఖన భాగము! క్రీస్తు పాపరహితుడు, అయినప్పటికీ మనం తండ్రితో గొప్ప సంబంధమును కలిగియుండునట్లు ఆయన తన ప్రేమ ద్వారా మన పాపమును తనపై వేసుకొనియున్నాడు. దేవుడు ఇప్పుడు మనల్ని అంగీకరింపబడిన వారిగాను మరియు ఆయనతో సరిగా నిలబడిన వారిగాను

చూస్తున్నాడు ఎందుకనగా, యేసును మన రక్షకునిగా మనము అంగీకరించి యున్నాము. నేను దీనిని మరలా చెప్పుదును... ఆహా!

దేవుడు ఇష్టపడడు మరియు కోపగించుకుంటాడు అని భయపడుట కంటే మనము "క్రీస్తులో" ఆయన యెదుట నిలువబడి మనం అంగీకరించబడినట్లు తెలుసుకుందాము.

> ఏలయనగా ధర్మశాస్త్రసంబంధమైన క్రియలమూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని (నీతిమంతునిగా మరియు అంగీకరింపబడిన వానిగా) తీర్చబడడు; ధర్మశాస్త్రము (యొక్క వాస్తవమైన క్రియ) వలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది. —రోమా 3:20
>
> అది యేసుక్రీస్తు (మెస్సీయ) నందలి విశ్వాసమూలమైనదై నమ్ము వారందరికీ (అనగా ప్రతి ఒక్కరికీ) కలుగు దేవుని నీతియైయున్నది.
> —రోమా 3:22
>
> మనుష్యుడు యేసుక్రీస్తునందలి విశ్వాసమువలననేగాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడుగా తీర్చబడడని యెరిగి మనమును ధర్మశాస్త్ర సంబంధమైన క్రియమూలమున గాక క్రీస్తునందలి విశ్వాసమువలననే (మాత్రమే) నీతిమంతులమని తీర్చబడుటకై యేసు క్రీస్తునందు (సంపూర్ణ) విశ్వాసముంచి యున్నాము. ధర్మశాస్త్ర సంబంధ క్రియలమూలమున ఏ శరీరము నీతమంతుడని తీర్చబడడు గదా!
> —గలతీయులకు 2:16

యేసుక్రీస్తులో మీ విశ్వాసము ద్వారా దేవునితో సరియైన విధంగా నిలువబడినట్లు మిమ్మును మీరు చూచుకొనుట ద్వారా ఆత్మీయంగా మీరు ఎదుగుట చాలా ప్రాముఖ్యమైనది. ఇది దేవుని వద్దనుండి వచ్చిన వరము.

మనం ఎల్లప్పుడు మనల్ని గురించి మనము బాధపడుట, దేవుడు మన యెడల కోపంగా ఉన్నాడేమోనని తలంచుట వలన దేవుడు మనము నడవాలని కోరుకొనినట్లుగా అవసరమైన శక్తిని మనము కోల్పోతాము. క్రీస్తులో విశ్వాసులముగా మనము సాతానుపై అధికారమును కలిగియున్నాము మరియు శిక్షతో కూడిన సిగ్గు అను వస్త్రములతో కాక నీతియను మైమరువుచే కప్పబడి దేవుని యెదుట నిలువబడవలెను.

ఎఫెసీయులకు 6వ అధ్యాయము మనకు వాస్తవముగా చెప్పుచున్నదేదనగా మనము నీతియనే మైమరువును ధరించవలెను. ఒక సైనికుడిని అతని మైమరువు హృదయమును కప్పుతుంది. నీగురించి నీవు నిజంగా దేనిని నమ్ముతున్నావు? నీవు విశ్వాసము ద్వారా నీవు దేవునితో సరియైన విధంగా నిలువబడియున్నావని నమ్ముతున్నావా? మీరు చేసిన ప్రతి పొరపాటుపై కాక యేసు మీకొరకు చేసిన దానిపై మీ దృష్టినుంచినప్పుడు మీరు నమ్మగలరు. మీరు పొరపాట్లు చేస్తారు మరియు మీరు వాటిని చేసినప్పుడు వెంటనే పశ్చాత్తాపపడి దేవుని క్షమాపణను పొందుకొనుము. మనం నీతిలో నడుచుటకు ఇదొక్కటే మార్గము. మనం దీనిలో నడుచుట కేవలం మన నీతివలన కాదు ఎందుకంటే మన నీతి మురికి గుడ్డలవంటిది కానీ, యేసుక్రీస్తులో మన విశ్వాసము ద్వారా మనము నీతిలో నడువగలము.

యేసులో ఒక విశ్వాసిగా నీ నూతన జీవితములోని భాగముగా ఈ గొప్ప అద్భుతమైన ప్రవర్తనను నీవు ఇప్పుడు అనుభవించుచున్నావు.

## నిన్ను నీవు ఆనందపరచుకొనుట

ఇప్పుడు నిన్ను నీవు ఆనందపరచుకొనుటకు స్వేచ్ఛను కలిగియున్నావు. మరియు నీవు ఆవిధంగా చేయుట దేవుని చిత్తము. ఇతరులు నీగురించి చెప్పిన దానిని

బట్టియు మరియు పలికిన దానిని బట్టి నీ సామర్థ్యమును ఆధారము చేసికొనవద్దు. మీ జీవితములో నీవు సాధించిన దానిని బట్టియు మరియు ఇతరులు నిన్ను చూసిన దానిని బట్టియు దానిని నీవు ఆధారము చేసికొనవద్దు. నీగురించి మరణించునట్లు తన ఏకైక కుమారుని నీకొరకు పంపుటకు నీవు విలువైనవాడవనియు మరియు నీవు ఆనందించుటకు కారణభూతుడవని దేవుడు తలంచియున్నాడు.

బైబిలు మనకు బోధిస్తున్నదేదనగా దేవుడు మనల్ని ఆనందించవలసినదిగా కోరుతున్నాడు మరియు నీవు సంతోషపడని యెడల అది అసాధ్యమవుతుంది. కనీసం ఒక్క క్షణము కూడా నీవు ఒంటరివాడవు కావు. నీయందు నీవు సంతోషపడనియెడల నీవు దుఃఖపూరితమైన జీవితంలో నిండియుంటావు.

నావలె, మీరు ఎరిగియున్న ప్రజలకంటే మీరు విభిన్నముగా ఉండియుండవచ్చు, అయినా ఫరవాలేదు. ఇది దేవుడు ఉద్దేశ్యపూర్వకముగా చేసినదైయున్నది. మనలనందరినీ ఆయన చిన్న తేడాతో సృష్టించాడు. ఆయన విభిన్నంగా ఉండుటను కోరుకుంటాడు. నీవు క్రొత్త వ్యక్తివి కావు, నీవు ఏకైకంగా సృష్టించబడ్డావు మరియు మరియొక దానినుండి సృష్టించబడిన దానికంటే నీవు గొప్ప విలువకలిగిన వాడవు.

ఇతరులతో నిన్ను నీవు పోల్చుకొనవద్దు మరియు వారితో పోటీపడుటలో నీ జీవితమును సాగించకుము (2 కొరింథీ 10:12). నీవున్నట్లుగానే ఉండుము మరియు నీవున్నట్లుగానే ఆనందించుము. మిగిలిన మావంటి వారివలె నీవు కూడా కొన్ని ప్రదేశాలలో మారవలసియున్నది, మరియు ఆ మార్పులు జరుగునట్లు పరిశుద్ధాత్మ దేవుడు మీ జీవితములలో పనిచేయును. ఆ పని జరుగుచున్నప్పుడే నిన్ను నీవు ఆనందపరచుకొనుటకు నీవు స్వేచ్ఛను కలిగియున్నావనునది మీకు ఒక శుభవార్త!

## అధ్యాయము 8

# భయమును విశ్వాసముతో మార్పిడి చేయుట

భయము ఎలా ఉంటుందో మనకందరికీ తెలియును. అది బాధపెడుతుంది మరియు అభివృద్ధిని ఆపుతుంది. భయము మనలను వణకునట్లు చేసి, చెమట పట్టించి, బలహీనపరచి, మనము ఎదుర్కొనవలసిన వాటినుండి దూరంగా పరుగెత్తిస్తుంది.

భయము దేవుని వద్దనుండి రాదు. దేవుడ మననుండి కోరుకొనిన మంచి జీవితమును జీవించనీయకుండా (2 తిమోతి 1:7) ఆపే సాతాను యొక్క సాధనమిది. దేవుడు మనల్ని విశ్వాసములో జీవించుమని కోరుతున్నాడు. విశ్వాసమనగా సంపూర్ణ నమ్మకము మరియు విశ్వాస్యతలో ఆయన శక్తి, జ్ఞానము మరియు మంచితనములో మన సంపూర్ణ వ్యక్తిత్వమును ఆధారపడునట్లు చేయుట. మనం చూడని దానిని చూచునట్లు చేయును మరియు వాటి వాస్తవ రూపమునకు ప్రత్యక్షతయై యున్నది.

విశ్వాసము అనునది ఆత్మీయ పరిధిలో పనిచేయును. నీవు చూసిన దానిని మరియు భావించే దానిని మాత్రమే నమ్ముటకు అలవాటు పడియుండవచ్చు గానీ, ఒక దేవుని బిడ్డగా నీవు చూడలేనిదానిని ఆత్మీయ పరిధిలో సౌకర్యవంతముగా చూడగలవు. దేవుడు ఆత్మయైయున్నాడు ఆయనను చూడలేము కానీ ఆయనలో స్థిరంగా నమ్మగలము. మనము సాధారణంగా దేవదూతలను చూడము కానీ,

దేవుని వాక్యము చెప్పుచున్నదేదనగా వారు మనచుట్టు ఉండి మనల్ని కాయుచున్నారు. దేవునిలో మరియు వాక్యములో మన విశ్వాసమును విడుదల చేయుట ద్వారా మనం ఆత్మీయ పరిధిని చేరుకొని దేవుడు మనల్ని ఆనందించమని చెప్పిన విషయాలను చేజిక్కించుకుంటాము కానీ ఇంకను వాస్తవంగా కాదు.

మన పరిస్థితులవైపు మన దృష్టిని మరల్చుటకు సాతాను ప్రయత్నిస్తూ భవిష్యత్తును గురించి భయపడునట్లు చేయుటలో ఆనందిస్తాడు. మరోవైపు, సాతాను పెట్టే భయములకంటే మరియు మన పరిస్థితులకంటే దేవుడు గొప్పవాడని మనము విశ్వసించునట్లు దేవుడు మనల్ని ఆయనయందు నమ్మికయుంచుమని చెప్పును.

అనేకమంది స్త్రీ మరియు పురుషులు నిరాశాపూరితమైన పరిస్థితులలో ఉండినట్లు మరియు దాని ఫలితంగా వారి హృదయములు భయముతో నిండియున్నవారిని గురించి అనేక ఉదాహరణలతో బైబిలు నిండియున్నది. కానీ వారు తమ నమ్మకమును దేవునియందే ఉంచుటకు నిర్ణయించుకున్నారు మరియు వారు మహిమాపూర్వకమైన విడుదలలను అనుభవించారు. నీవు భయములో లేదా విశ్వాసములో జీవించుటకు నీవే నిర్ణయించుకొనవలెను. ఇప్పుడు నీవు క్రైస్తవుడవైనప్పటికీ, నీలో విశ్వాసము లేనియెడల నీవు ఇంకనూ భయముతో కూడియున్న జీవితమును జీవించుదువు. విశ్వాసము ద్వారా యేసుక్రీస్తును నీ స్వంత రక్షకునిగా అంగీకరించియున్నావు: తరువాత మెట్టు ఏదనగా విశ్వాసములో జీవించుట నేర్చుకొనుట.

> ఎందుకనిన - నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడుచున్నది.
>
> —రోమా 1:17

మనము దేవుని ప్రేమను అర్థం చేసుకొనిన కొలదీ మరియు ఆయన మరణ పునరుత్థానముల ద్వారా దేవునిలో నీతిమంతులముగా చేయబడియున్నామని తెలుసుకొన్న కొలదీ విశ్వాసములో నడుచుట తేలికయని కనుగొంటాము. మనల్ని గురించి మనమే చూసుకోవాలని భావించుటకంటే మనల్ని మనమే జాగ్రత్త తీసుకొనుట ప్రారంభిస్తాము.

ధైర్యము కలిగియుండుట అనగా భయము లేకుండుట కాదు కానీ, దాని స్థానములో క్రియ జరిగించుట అని అర్థం. దేవుడు తన సేవకులతో భయపడవద్దు అని చెప్పినప్పుడు, భయము అనే భావము లేకుండా ఉండమని ఆజ్ఞాపించుట కాదు గానీ, వారేవిధమైన పరిస్థితిలో ఉన్నప్పటికీ ఆయనకు విధేయులుగా ఉండమని చెప్పుచున్నాడు. దేవునితో మనము నడచుటలో అభివృద్ధి పొందకుండా ఉండునట్లు భయమనే ఆత్మ మనల్ని వెంటాడుతుందని దేవునికి తెలియును. అందువలనే ఆయన వాక్యములో మనతో మరలా మరలా అన్ని వేళలా చెప్పుచున్నాడు మరియు దానిద్వారా మనము భయముకు తలవంచకుండా ఉండగలుగుతున్నాము.

ఎలియనోర్ రూజ్‌వెల్ట్ ఇలా చెప్పారు, “మీ ముఖములో భయమును కలిగి యుండుటను వాస్తవంగా ఆపివేసినప్పుడు ప్రతి అనుభవములో మీరు బలమును, ధైర్యమును మరియు నమ్మకమును పొందుకుంటారు. మీరు చేయలేననుకునే పని మీరు ఖచ్చితముగా చేయవలెను”.

> భయపడకుడి, వారిని చూచి దిగులుపడకుడి, నీతో కూడా వచ్చువాడు
> నీ దేవుడైన యెహోవాయే; ఆయన నిన్ను విడువడు నిన్నెడబాయడు.
> —ద్వితీ.కాం. 31:6

కేవలం విశ్వాసము మాత్రమే దేవునిని సంతోషపరుస్తుంది. దానిని మనం

విశ్వాసము ద్వారా దేవునినుండి పొందుకుంటాము. క్రీస్తులో ఒక నూతన విశ్వాసికి విశ్వాసమును గురించి నేర్చుకొని మరియు అందులో నడుచుట చాలా ప్రాముఖ్యమైనది. బలమైన విశ్వాసమును అభివృద్ధి చేసుకొనుట అనునది బలమైన కండరాలను అభివృద్ధి చేసుకొనునట్లుండును. మీ విశ్వాసమును కొంచెము కొంచెముగా అభ్యాసము చేయుము మరియు ప్రతిసారి అందులో నీవు బలవంతుడవుగా మారుదువు.

మత్తయి 17:20 మనకు బోధిస్తున్నదేదనగా ఆయనయందు విశ్వసించువారికి సమస్తమును సాధ్యమే. మీ జీవితాలలోని సమస్యలనే కొండలను కేవలం స్వల్ప విశ్వాసము కూడా కదిలించగలదు. మీ సమస్యలన్నింటినీ పరిష్కరించుటలో మీ జీవితమంతటిని బహుశా ఖర్చుచేసియుండవచ్చు మరియు కొన్నిసార్లు నిరాశా నిస్పృహలతో నిండియుండవచ్చు. అలా జరిగినట్లయితే, నీవు నూతన అనుభవమును పొందవలసియున్నది. ఇప్పుడు నీవు దేవునితో మాట్లాడవచ్చు (ప్రార్థించవచ్చు) మరియు నీకు సంబంధించిన ప్రతి విషయములో ఆయనను ఆహ్వానించుము మరియు అప్పుడు నీవు ఏదైతే మానవునికి అసాధ్యమైనదో అది దేవునికి సాధ్యమవుతుందని నీవు కనుగొంటావు.

నీ విశ్వాస పరిమాణము ప్రకారము అది నీకు జరుగుతుంది (మత్తయి 9:29). దాదాపు నీ జీవితమంతా భయముతో జీవించియుండవచ్చు కానీ, దేవునియందు విశ్వాసముతో ఆ భయమును నీవు మార్పిడి చేయవచ్చు. నూతన మార్గములను నేర్చుకొనుటకు సమయం పడుతుంది గనుక నిరుత్సాహపడవద్దు మరియు వదిలిపెట్టవద్దు. క్రమేణా ఎదుగుదల అనే సూత్రము ప్రకారము భూమిపై ప్రతి పని జరుగుతుంది. దేవుడు మనకు చెప్పినది చేయుచున్నప్పుడు ప్రతి ఒక్కటీ కొంచెం కొంచెముగా మార్పు చెందుతుంది.

## అధ్యాయము 9

# జీవితమును ఆనందించండి

దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు; గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

—యోహాను 10:10

మీరు మీ జీవితములో ఆనందించునట్లు యేసు మరణించాడు. కేవలం నీవు కోరుకున్నదంతా పొందుకుంటావని మరియు నీవు ఎటువంటి సమస్యలను ఎదుర్కొనవని దీని అర్థం కాదు. దేవునితో నీవు కలిగియున్న సంబంధం ద్వారా లోకములోని బాధలను నీవు ఎదుర్కొనగలవు మరియు పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుని కొరకు మరియు దేవుని ద్వారా పునరుత్థానపు జీవితమును పంచుకొనగలవని అర్థము.

దేవుడు మన నిజ జీవితమైయున్నాడు. ఆయనలో మనం జీవించుచున్నాము మరియు కదిలింపబడుతున్నాము మరియు మన ఉనికిని కలిగియున్నాము. ఆనందించుట నేర్చుకొనుట ద్వారా మీ జీవితంలోని ప్రతిదినమును ఆనందించునట్లు దేవుడు మిమ్ములను విడుదల చేయును. ఆయనతో

సహవాసములో ఆనందించుము. మీకు సంబంధించిన ప్రతి విషయములో దేవుడు శ్రద్ధ కలిగియున్నాడు మరియు బైబిలు వాస్తవముగా చెప్పునదేమనగా మీకు సంబంధించిన ప్రతి విషయములో దేవుడు పరిపూర్ణతను కలిగియున్నాడు. అన్ని సమయాల్లో దేవుడు మీ జీవితాల్లో పనిచేయుచు అధిక సంపూర్ణంగా మిమ్ములను తన చిత్తములోనికి నడిపించును.

తప్పుగా దేవుని యెడల భయము కలిగియుండవద్దు. దేవుని యెడల మనకు గౌరవముతో కూడిన భయం ఉండవలెను, అనగా ఆయనను మనము గౌరవించవలెను మరియు ఆయన ఏది చెప్పినను అది శక్తివంతమైనది మరియు అర్థవంతమైనది. మనం పొరపాటు చేసిన ప్రతిసారి దేవుడు కోపగించుకుంటాడని లేదా మనం పతనమైన ప్రతిసారి దేవుడు మనల్ని శిక్షిస్తాడని మనము భయపడనవసరం లేదు. దేవుడు కనికరం గలవాడు మరియు కోపగించుటకు నిదానించువాడు. ఆయన ధీర్ఘశాంతుడు, మరియు ఆయనకు మన పరిస్థితులు తెలియును మరియు మన బలహీనతలు మరియు రోగములను కూడా అర్థం చేసికొనును.

మీరు కూడా మాలో ఒకరివలె ఉన్నట్లయితే మీ జీవితములో అనేక విషయములు మరియు మీ వ్యక్తిత్వము మారవలసియున్నది. కానీ శుభవార్త ఏదనగా ఆయన దానిని చేయునప్పుడు మీరు దేవునిలో ఆనందించవచ్చు మరియు మీ జీవితమును కూడా ఆనందింపజేసికొనవచ్చును.

ఇప్పుడు మీరు కలిగియున్న జీవితముతో మీరు ముగించాలనుకోకపోవచ్చు కానీ, ప్రస్తుతము మీరు కలిగియున్న జీవితము ఇదియే కాబట్టి దానిలో మీరు ఆనందించుట ప్రారంభించవలెను. అందులో మంచివాటిని కనుగొనండి. అనుకూలమైన వాటిని బయటికితెచ్చి ప్రతిదానిలో మంచిని చూచుట నేర్చుకొనుము. మీ కుటుంబము మరియు స్నేహితులతో ఆనందించుము. వారిని

మీకు దూరంగా ఉంచి మార్పు చూచుటకు ప్రయత్నించుటలో కాలం వృధా చేయవద్దు. వారికొరకు ప్రార్థించుము మరియు దేవుడే వారిని మార్చును.

మీ పనిలో ఆనందించండి, మీ ఇంటిలో ఆనందించండి మరియు సాధారణమైన అనుదిన జీవితములో ఆనందించండి. మీరు దేవునియందు నమ్మికయుంచినట్లయితే మరియు మంచి ప్రవర్తన కలిగియుండుటకు నిర్ణయించుకొనినట్లయితే ఇది సాధ్యమే. దేవునిపై మీ దృష్టి ఉంచండి కానీ మీలో, మీ జీవితంలో, మీ కుటుంబంలో మరియు ప్రపంచంలో జరిగే చెడుపై మీ దృష్టి ఉంచవద్దు. దేవుడు మీ కొరకు మంచి ప్రణాళికను కలిగియున్నాడు మరియు దానిని ఇప్పటికే ప్రారంభించియున్నాడు. రాబోయే మంచి సంగతుల వైపు చూచుచు ముందుగానే ఆనందించుట ప్రారంభించండి.

చాలామంది ప్రజలు సమస్యలున్నంతవరకు తమ జీవితములో ఆనందించలేరని నమ్ముతారు కానీ, అది చాలా తప్పుడు ఆలోచన. మీ జరిగిపోయిన జీవితంలోని పొరపాటులలో మరియు తప్పులలో జీవించకండి. యేసుక్రీస్తు ద్వారా మీకు ఒక గొప్ప నూతన భవిష్యత్తు ఉందని ఆలోచనను కొనసాగించండి. మీరు దేనిలోనైతే ఆనందించాలనుకున్నారో అందులో ఆనందించవచ్చు. మీరు నిర్ణయించుకొనిన యెడల స్థంభించిపోయిన ట్రాఫిక్‌లో కూర్చుని కూడా ఆనందించవచ్చు. నేను మీరు జీవించవలసిన ఒక నూతన మార్గమును మీకు బోధించుచున్నాను మరియు జీవితము వైపు మీ వైఖరి అందులో ఒక పెద్ద భాగమైయున్నది.

నేను వెళ్లుచున్న మార్గములో ఉండగానే చిట్టచివరకు వెళ్లే దానికొరకు నేను ఆనందించవలెనని నేర్చుకొనియున్నాను, మరియు అదే చేయమని నేను మిమ్ములను బలంగా ప్రాధేయపడుతున్నాను. మీ జీవితములో దేవుడు చేయవలసినదెంతో ఉన్నది మరియు ఆయన దానిని చేయునప్పుడు మనము

బాధాకరముగా ఉండుటకు ఆయన ఇష్టపడడు. చిన్నపిల్లలు పెద్దవారుగా ఎదుగునట్లు గానే క్రైస్తవులు కూడా ఎదగవలెను. కొన్నిసార్లు ఇది జరుగుటకు మనం ఆశించిన దానికంటే ఎక్కువ సమయం పట్టవచ్చు కానీ, ఆ ప్రయాణంలో ఆనందించకుండా ఉండుటకు కారణమేదియు లేదు.

ఈరోజు మీరు పరిపూర్ణముగా ఉండాలని దేవుడు ఎదురుచూడటం లేదు. వాస్తవంగా, మీరు ఈ భూమిపై నివసించినంతమట్టుకు పరిపూర్ణం కాలేరని దేవునికి తెలియును. ఏదిఏమైనప్పటికీ, మనలో ప్రతిఒక్కరినీ ముందుకు సాగమని ఆశిస్తున్నాడు. ప్రతిరోజు మనము లేచి దేవుని సేవించుటలో నిజాయితీతో ఉత్తమమైన దానిని చేయవలెను. మన పతనములను ఒప్పుకొని మన పాపముల నిమిత్తము క్షమాపణ కోరుకొనిన చెడువాటి నుండి తిరగడానికి ఇష్టపడినయెడల దేవుడు మిగిలినదానిని చేయును. పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు మనతో పనిచేయును. ఆయన మనకు బోధించును, మనల్ని మార్చును మరియు మనల్ని ఉపయోగించుకొనును. మీరు ఇప్పుడు జీవించుటలో నూతన మార్గములోనికి అడుగుపెట్టియున్నారు మరియు మీరెన్నడూ బాధపడరని నేను నమ్ముతున్నాను. దేవునిలో ఆనందించండి, మీలోమీరు ఆనందించండి మరియు దేవుడు మరణించి మీకిచ్చిన జీవితములో ఆనందించండి!

# రక్షణ కొరకు ప్రార్థన

దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు మరియు ఆయన నీతో వ్యక్తిగత సంబంధమును కలిగియుండాలని ఆశిస్తున్నాడు. నీవు ఇంకను యేసును నీ స్వంతరక్షకునిగా అంగీకరించని యెడల ఇప్పుడే దానిని చేయుము. మీరు కేవలం మీ హృదయమును ఆయన కొరకు తెరచి ఈ ప్రార్థనను చేయుము.

"తండ్రీ, నేను నీకు వ్యతిరేకముగా పాపము చేసియున్నానని నాకు తెలియును. నన్ను క్షమించుము. నన్ను శుద్ధునిగా చేయుము. నేను మీ కుమారుడైన యేసులో నమ్మికయుంచుదునని వాగ్దానం చేయుచున్నాను. ఆయన నాకొరకు మరణించియున్నాడని – ఆయన సిలువపై మరణించినప్పుడు నా పాపములన్నింటిని ఆయన మోసాడని నేను నమ్ముదును. ఆయన మరణము జయించి తిరిగి లేచాడని నేను నమ్ముచున్నాను. నేను ఇప్పుడే నా జీవితమును యేసుకు అర్పించుచున్నాను.

తండ్రీ, మీ క్షమాపణ మరియు నిత్యజీవమనే బహుమతులను బట్టి మీకు వందనములు. నీ కొరకు జీవించుటకు నాకు సహాయం చేయుము. యేసు నామములో ప్రార్థించుచున్నాను. ఆమేన్."

నీవు నీ హృదయముతో ప్రార్థించినప్పుడు దేవుడు నిన్ను అంగీకరించి, పరిశుద్ధ పరచి మరియు ఆత్మీయ మరణమనే బంధకము నుండి నిన్ను విడిపించెను,

సమయం తీసుకొని ఈ లేఖనములను చదివి మరియు ధ్యానించి మరియు మీ నూతన జీవితంలో ఆయనతో నడచుచున్న ఈ ప్రయాణంలో దేవుడు మీతో మాట్లాడునట్లు ఆయనను అడుగుము.

- యోహాను 3:16
- ఎఫెసీ. 1:4
- 1 యోహాను 1:9
- 1 యోహాను 5:1
- 1 కొరింథీ 15:3-4
- ఎఫెసీ 2:8-9
- 1 యోహాను 4:14-15
- 1 యోహాను 5:12-13

నీవు క్రీస్తుతో నీ సంబంధముతో ఎదుగుటకు ప్రోత్సహించబడునట్లుగా బైబిలును నమ్మే సంఘమును మీరు కనుగొనునట్లు దేవుని సహాయం కొరకు అడగండి. దేవుడెల్లప్పుడు మీతోనే ఉంటాడు మరియు దేవుడు మీ కొరకు దాచియుంచిన సమృద్ధియైన జీవితమును మీరు జీవించునట్లు ఆయన మిమ్మును నడిపించును.

# సిఫారసు చేయదగిన పుస్తకములు

మీ నూతన జీవితములో ఎదుగుటకు మరియు నేర్చుకొనుటకు సహాయపడే అనేక పుస్తకములు అందుబాటులో ఉన్నవి. మీరు వనరుల చిట్టా కొరకు కోరినట్లయితే మీకు ఉచితముగా పంపబడును. నెలవారీ మేము ప్రచురించే మేగజైన్ కొరకు మీరు అడిగినట్లయితే కొన్ని నెలల పాటు ఉచితముగా పంపగలము.

*మనస్సే ఒక రణరంగం, నీలో నీవు ఉంటూ ఎలా విజయం సాధిస్తావు* అనే పుస్తకాలను మీకొరకు నేను బలంగా సిఫారసు చేస్తున్నాను. యేసు మీకొరకు సిలువలో చేసిన కార్యమును గురించి మరియు ఆయనలో విశ్వాసిగా నీకు అందుబాటులో ఉన్న శక్తికొరకు మీ జీవితంలో మంచి బలమైన పునాది వేయుటకు సహాయపడే వాక్యము, నామము, రక్తము అను పుస్తకమును మీకు సిఫారసు చేస్తున్నాను.

క్యాసెట్ మరియు సి డి రూపంలో *ప్రెస్సింగ్ మరియు ప్రెస్సింగ్ ఆన్* అను మంచి బోధన సిరీస్ మరియు మీ నోటి మాటల శక్తిని గురించి నేర్పించే *ది మౌత్* అనే బోధన సిరీస్ కూడా అందుబాటులో ఉన్నాయి.

మీకు ఎటువంటి ఇతర సహాయం అవసరమైనా మా ఆఫీసుకు ఫోన్ చేయండి మరియు దేవుడు మిమ్మును ప్రేమించుచున్నాడు గనుక మేము కూడా మిమ్మును ప్రేమిస్తున్నామని జ్ఞాపకముంచుకోండి!

# రచయితను గురించి

జాయిస్ మేయర్ ప్రపంచంలోని ప్రసిద్ధిగాంచిన క్రియాపూర్వకమైన బైబిల్ బోధకులలో ఒకరు, ఆనందించుడి ప్రతిదిన జీవితం అనే ఆమె టివి మరియు రేడియో కార్యక్రమాలు ప్రపంచమంతటా వందలకొలది టివి నెట్‌వర్క్లు మరియు రేడియో స్టేషన్స్‌లో ప్రసారమవుతుంది.

జాయిస్ వందల కంటే ఎక్కువ ఉత్తేజకరమైన పుస్తకాలను రచించారు. ఆమె పుస్తకాలలో ఉత్తమంగా అమ్ముడైన పుస్తకాలు – *గాడ్ ఈస్ నాట్ మ్యాడ్ ఎట్ యు; మేకింగ్ గుడ్ హ్యాబిట్స్; బ్రేకింగ్ బ్యాడ్ హ్యాబిట్స్; దు యువర్ సెల్ఫ్ ఎ ఫేవర్.. ఫర్‌గివ్; లివింగ్ బియాండ్ యువర్ ఫీలింగ్స్; పవర్ థాట్స్; మనస్సే ఒక రణరంగం; లుక్ గ్రేట్ ఫీల్ గ్రేట్; ద కాన్ఫిడెంట్ వుమన్; ఐ డేర్ యు; మరియు నెవర్ గివ్ అప్!*

జాయిస్ ప్రపంచమంతటా అనేకమంది వేలమంది ప్రజలతో మాట్లాడునట్లు సంవత్సరమంతటా సదస్సులను నిర్వహిస్తూ విస్తారంగా ప్రయాణిస్తూ ఉంటారు.

Joyce Meyer Ministries—India
Post Bag No. 1
Jubilee Hills, Hyderabad
India
www.jmmindia.org

**Go to tv.joycemeyer.org to watch Joyce's messages in a variety of different languages.**

**You can also request Prayer on Toll Free number: 1800 3454 007**

*మీరు మాకు ఉత్తరం వ్రాసేటప్పుడు మీ సాక్ష్యము మరియు మీరు ఈ పుస్తకమును చదివినప్పుడు మీరు పొందిన మేళ్లను మాకు వ్రాయండి. మీ ప్రార్థన అవసరతలకు మా ఆహ్వానం.*



# నీవెప్పుడైనా వీటిని గురించి ఆలోచించావా...

## నేను ఇక్కడ ఎందుకు ఉన్నాను? నా జీవితపు ఉద్దేశ్యమేమిటి? దేవుడు ఉన్నాడా?

## దీనికంటే ఉన్నతమైనది మరొకటి ఉన్నది!

మన జీవితాల్లో కొన్నిసార్లు కొన్ని ప్రశ్నలు మరియు ఆలోచనలు వస్తుంటాయి. మనము జవాబులు పొందేంతవరకు, మనము మనస్సులో సమాధానము మరియు నిత్య సంతోషము మరియు జీవితంలో సంతృప్తిని కలిగియుండుటకు చాలా కష్టపడతాము.

జాయిస్ మేయర్ వ్రాసిన నూతన మార్గంలో జీవించుట, అను పుస్తకంలో మీ మనస్సులో మెదలుతున్న ప్రశ్నలకు జవాబులు కనుగొంటారు. ఇదంతా దేవునిని గురించిన సత్యమును మరియు దేవుడు మిమ్మును ఎంతగా ప్రేమిస్తున్నాడనే విషయమును నేర్చుకొనుటతో ప్రారంభమవుతుంది!

మీరు చదువుతుండగా, మీకు దేవుడు ఎందుకు అవసరమో, మీరు కలిగియున్న మరియు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారము మరియు మీ జీవితంలో మీరు తీసుకొనవలసిన ప్రాముఖ్యమైన నిర్ణయమును మీరు కనుగొంటారు. మీరు అనుభవించి ఆనందించునట్లు సృష్టించబడిన జీవితమును మీరు నిజంగా జీవించగలరు!

సత్యమేదనగా దేవుడు మిమ్మును ప్రేమిస్తున్నాడు మరియు మీ జీవితంలో ఆయన అద్భుతమైన ప్రణాళికను కలిగియున్నాడు. మీరు దేనికొరకైతే ఎదురు చూస్తున్నారో మరియు మీ చిరకాల కోరికలు ఆయనతో మీరు కలిగియుండే సంబంధంద్వారానే పొందుకుంటారు. మీరు నిజంగా ఎదురుచూస్తున్న నూతన జీవితాన్ని జీవించే మార్గమును అనుభవించుటకు ఇదే రహస్యం!

JOYCE MEYER
MINISTRIES®
Sharing Christ – Loving People

Post Bag No. 1, Jubilee Hills,
Hyderabad - 500 033